# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :ఆదివారం 20 ఏప్రిల్ 2025

DIGITAL EDITION



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440


# తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయనఅక్కడి తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. "టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించాం. మూసీ నది ప్రక్షాళనకు కొంత మంది అడ్డుపడుతున్నారు. దిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం.తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.






# కంటతడి పెట్టిన హరీశ్ రావు.

ప్రజా గొంతుక డెస్క్ సిద్దిపేట పట్టణంలో విద్యార్థులకు భద్రంగా ఉండాలి.. భవిష్యత్ లో ఎదగాలి అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు.సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. తన తండ్రి చనిపోయిన తల్లి చదివిస్తుందని కంటతడి పెట్టుకుంది. ఇక, ఆ చిన్నారి మాటలకి తల్లడిల్లిన ఆయన ఆ పాపను దగ్గరికి పిలిచి ఓదార్చాడు. సదరు చిన్నారితో పాటు హరీష్ రావు కంటతడి పెట్టుకున్నారు.హరీష్ రావు మాట్లాడుతూ.. జీవితమంటే మార్కులు, ర్యాంకులు కాదు.. జీవిత పాఠాలు నేర్పాలని మహాత్మా గాంధీ అన్నారు.. అమ్మ నాన్న చెప్పిన మాట వింటే తలెత్తుకొని బతుకుతారు అని తెలియజేశాడు. ఇక, స్టూడెంట్స్ సెల్ ఫోన్లు ఎక్కువగా వాడకండి.. పుస్తకాలు చదవండి అని పేర్కొన్నారు. అలాగే, మాతృభాషను మర్చిపోవొద్దు.. తెలుగు చదవడం, రాయడం నేర్చుకోవాలి ప్రతి ఒక్క విద్యార్థి అని హరీష్ రావు చెప్పుకొచ్చారు.

# టీటీడీ ఛైర్మన్ సంచలన ఆరోపణలు

ప్రజా గొంతుక డెస్క్ తిరుమల గోశాల వివాదం రోజురోజుకు ముదురుతోంది. గోవులు చనిపోతున్నాయంటూ టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి రేపిన రచ్చ.. ఇప్పుడు వైసీపీ మెడకే చుట్టుకుంటోంది.జగన్ హయాంలో గోశాల కేంద్రంగా సాగిన దారుణాలు, అక్రమాలను బయటకు తీస్తున్నారు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు. శనివారం గోసంరక్షణ శాలను సందర్శించారు. ఆయనతో పాటు టీటీడీ మాజీ గోసంరక్షణ సభ్యులు, గోరక్షక దళ్ వ్యవస్థాపకులు కోటి శ్రీధర్.. గోరక్షక దళ్ తెలంగాణ అధ్యక్షుడు కాలు సింగ్ తదితరులు ఉన్నారు.వైసీపీ హయాంలో గోశాలలోని గోవులను ఒంగోలుకు తరలించి కమీషన్లకు అమ్ముకున్నారని బీఆర్ నాయుడు మండిపడ్డారు. గత ఐదేళ్లలో గోవుల గడ్డిని కూడా అక్రమంగా తినేశారని అన్నారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డి దుర్మార్గుడని.. అతను చేసిన అక్రమాలు, అరాచకాలు చాలానే ఉన్నాయంటూ పలు సంచలన ఆరోపణలు చేశారు. హరినాథరెడ్డి బాగోతం బయటపడుతుందని.. గోశాలలో రికార్డులన్నీ అతను ఎత్తుకుపోయాడని అన్నారు. టీటీడీ మాజీ గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డిపై కచ్చితంగా చర్యలు ఉంటాయని చెప్పారు ఛైర్మన్

# గోరంట్ల మాదవ్ పై హెూంమంత్రి సీరియస్..!

ప్రజా గొంతుక డెస్క్ ఐదేళ్లలో పోలీస్ శాఖలో జగన్ ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని హెూంమంత్రి అనిత అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో పోలీసున్నతాధికారులతో హెూంమంత్రి అనిత గుంటూరులోని పోలీస్ కార్యాలయం వేదికగా సమీక్ష సమావేశం నిర్వహించారు.మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకులు అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. విమర్శల తీరు వారి సంస్కారానికి నిదర్శనమన్నారు. వైసీపీ నాయకులు పోలీసులను కూడా బెదిరించి అప్పర్ హ్యాండ్ తీసుకోవాలనుకుంటున్నారని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ను ఉద్దేశించి హెూంమంత్రి మండిపడ్డారు.గోరంట్ల మాధవ్ విషయంలో పోలీసుల పొరపాటు ఉందని తేలినందునే సస్పెన్షన్ చేసినట్లు స్పష్టం చేశారు. వైసీపీ చర్యలకు కాలం సమాధానం చెబుతుందన్నారు. చట్టప్రకారం శిక్షించడంపై మరింత దృష్టి సారిస్తామని అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేశామని చెప్పారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు తమ కర్తవ్యం నిర్వహిస్తున్నారన్నారు. హైకోర్టు, రాజధాని, సచివాలయం, రాజకీయ పార్టీ కార్యాలయాలు, నాయకుల నివాసాల నేపథ్యంలో గుంటూరులో మరింత భద్రత పెంచడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు.




## భూభారతి చట్టంతో
# రైతులకు భద్రత

ప్రజా గొంతుక డెస్క్ భూభారతి 2025 చట్టం రైతులకు భద్రత కల్పిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టంపై అవగాహన కల్పించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. పేర్లు, సర్వే నంబర్లు, ఎకరాలు తప్పు పడినా గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని, ప్రస్తుతం చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఒక్క రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసీల్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని సూచించారు.





# సోనియా,రాహుల్ గాంధీ పై ఈడీకేసులనుతక్షణమేఎత్తివేయాలి

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీల పై ఈడీ తప్పుడు కేసు నమోదు చేసిందని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ ఆరోపించాడు.శనివారం వరంగల్ తూర్పు 41వ డివిజన్ లో ప్రకటనల ద్వారా ఆరోపించారు.మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి,రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్ల అమలు,ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్,రాహుల్ గాంధీ వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా,రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్ పాల్పడుతోందని విమర్శించారు.నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా,రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జిషీట్లో నమోదు చేయడాన్ని కలకొట్ల యాకుబ్ తీవ్రంగా ఖండించాడు.



# వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సార్ కు సెల్యూట్...

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగర ప్రజలకు,ప్రయాణికులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగించే గ్రీన్ మ్యాట్ షెల్టర్ లు ఏర్పాటు..పోచంమైదాన్ బస్ షెల్టర్ కు తాత్కాలిక ఉపశమనం కల్పించిన ట్రాఫిక్ పోలీసులకు ధన్యవాదాలు.పోచంమైదాన్ లో బస్ షెల్టర్ పై కప్పు లేక గత రెండు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.ఇదే విషయంలో ఎన్ని సార్లు వార్తలు రాసిన పట్టించుకొని రాజకీయ నాయకులు.మహిళా ప్రయాణికులు పోచంమైదాన్ బస్ సెంటర్లో నిలబడే అవకాశం కల్పించిన వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సార్ కు సెల్యూట్ అంటున్న నగర ప్రజలు..ఎండ తీవ్రతకు వాహనదారులు,ప్రయాణికులకు,పాదచారులకు ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్టు వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ తెలిపారు.వరంగల్ నగరంలో పలుచోట్ల ప్రయాణించే వాహనదారులు సిగ్నల్స్ వద్ద ఆగినప్పుడు బస్టాండ్లకు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా గ్రీన్ మ్యాట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# నూతన చైర్మన్ వైస్ చైర్మన్‌లకుఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన చిన్న కొండూరు కాంగ్రెస్ గ్రామ శాఖ. నూతనంగా ఏర్పడ్డ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య ని మరియు వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి ని పూలమాలతో కలిసి సన్మానించిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెర్రాజు భాస్కరాచారి మరియు కాంగ్రెస్ పార్టీ చిన్న కొండూరు గ్రామ ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు

# మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, లకు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, సేవాదళ్ మున్సిపాలిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగు రమేష్ గౌడ్, మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన పదవులు చేపట్టడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ట్రాక్టర్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 19 కొండమల్లేపల్లి.



చింతపల్లి మండలం మాన్సింగ్ తండకు చెందిన కుర్ర బాస్ నూతనంగా కొనుగోలు చేసిన మహేంద్ర ట్రాక్టర్ ను కొండమల్లేపల్లి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుబంధు రైతు బీమా వంటి అద్భుతమైన పథకాలను అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సబ్సిడీ ద్వారా రైతులకు ట్రాక్టర్లను అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర పవన్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరము,హేము,గోపాల్,రవి,దేవా,ఆనంద్,తదితరులు ఉన్నారు.

# మండల ప్రజల సమస్యలను తీరుస్తున్న పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 19:

మెదక్ జిల్లా.శివంపేట మండల పరిధిలోని పెద్దచెరువు కట్ట మొత్తం గుంతలతో పాడైపోవడంతో చుట్టుపక్కల గ్రామాలకు, తండాలకు వెళ్లే ప్రజలు,వాహనదారులు ,మండల కేంద్రానికి రావడానికి ఇబ్బంది పడుతున్నారని మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధులతో కట్టపై కంకర (డస్ట్) ను పోయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపిటిసి రమాకాంత్ రెడ్డి , సీనియర్ నాయకులు నరసింహారెడ్డి ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయికి.బంగారం ధరలుఇప్పుడుకొనకపోతేభవిష్యత్తులో నష్టమే!

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మీరు బంగారు నగలు కొనాలి అని ఎదురుచూస్తూ ఉంటే.. ఇప్పుడే కొనుక్కోవడం మేలు.ఇంకా ఆలోచిస్తూ, వాయిదా వేసుకుంటూ ఉంటే.. భారీ నష్టం తప్పదు. మరోలా చెప్పాలంటే.. ఇక బంగారంపై ఆశలు వదులుకోవాల్సి రావచ్చు. ఇలా ఎందుకు జరుగుతుందో, ముందుందు ఏం కాబోతోందో తెలుసుకుందాం.రోజుల్లో బంగారు నగలు కొనాలంటే అప్పులు చెయ్యాల్సి వస్తోంది. ఒక లక్ష పెట్టి నగలు కొందామంటే.నగ మాత్రమే వస్తోంది. అది కూడా ఏ ఉంగరం లాంటిదో తప్పిదే.. హారం లాంటిది రావట్లేదు.హారం కొనాలంటే. లక్షన్నర అవుతోంది. అది కూడా సన్నగా ఉంటుంది. చైన్ స్నాచర్లు ఎత్తుకుపోవడానికి వీలుగా,పుట్టుక్కున తెగిపోయేలా ఉంటుంది.అంటే.. పరిస్థితులు ఎలా మారాయో చూడండి. బంగారు నగలు కొనలేకపోతున్నారు సామాన్యులు. నగల షాపువైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి. కూతురికి పెళ్లి చెయ్యాలంటే.. తల్లిదండ్రులకు కష్టమైపోతోంది. కట్న కానుకల సంగతి సరే.అసలు నగలు కొనలేకపోతున్నారు కదా. పిడుగు లాంటి వార్త ఏంటంటే.. భవిష్యత్తులో ఈ ధరలు ఇంకా ఇంకా పెరగనున్నాయి. ఎందుకో తెలుసుకుందాం.మనం ఉత్తుత్తి లెక్కలు కాకుండా.పక్కా సామాచారం తెలుసుకుందాం.ఏప్రిల్ 19 నాటికి దేశీయ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.97,774కి చేరింది. అలాగే.22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.89,610కి చేరింది. నగల కోసం వాడేది 22 క్యారెట్లు కాబట్టి. ఇప్పుడు మనం ఒక ఉంగరం కొనేందుకు జ్యువెలరీ షాపుకి వెళ్తే.వాళ్లు.2 గ్రాములు, 3 గ్రాములు.ఇలా గ్రాముల వారీగా చూపిస్తారు. మనకి ఒక గ్రాము రూ.8,961 ఉంది కాబట్టి.మీరు కనీసం 3 గ్రాముల ఉంగరం కొంటే.మీకు ఎంత పడుతుందో తెలుసా? 8961%ఢ3=% రూ.26,883 మాత్రమే కాదు.. మేకింగ్ ఛార్జీలు సుమారుగా రూ.1500 వేసుకుంటే.అదనంగా 3 శాతం జీఎస్టీ కూడా కలిపి.రూ.29,234 పడుతుంది.. రౌండ్ ఫిగర్ రూ.30వేలు అనుకోండి.ఒక చిన్న ఉంగరానికే రూ.30వేలు అయిపోతే.. హారాలు, చెవి దుద్దులు, ముక్కుపుడక ఇతరత్రా అన్నీ కొనాలంటే.. కనీసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలు అవుతుంది. ఇది ఎంత బాధాకరమో, ఎంత భారమో సామాన్యులకు బాగా తెలుసు. అయితే.. ఈ బంగారం ధరలు ఇంకా ఇంకా పెరగబోతున్నాయి. ఎందుకంటే.. భారతదేశంలో బంగారం డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. మార్చి నెలలో బంగారం దిగుమతులు 192 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్లకు చేరాయి, ఇది రూ.38 వేల కోట్లకు సమానం. ధర పెరిగినా, కొనక తప్పదు కదా.. అందుకే కొంటూనే ఉన్నారు. దాంతో.గోల్డ్ ఇంపోర్ట్స్ కూడా పెరుగుతూనే ఉన్నాయి.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్సుకు 3,200 డాలర్లుగా ఉండగా, మూడు నెలల్లో అంటే.. జులై నాటికి 3,500 డాలర్లకు చేరే అవకాశం ఉందని సిటీ రీసెర్చ్ అంచనా వేసింది. 3,500 డాలర్లు అంటే.. మన రూపాయల్లో రూ.2,98,855కి సమానం. ఔన్స్ అంటే.. 28.3 గ్రాములు. అంటే.. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక గ్రాము రూ.10,541కి చేరుతుంది అని అంచనా. ఆ లెక్కన మన దేశంలో జులై నాటికి ఒక గ్రాము రూ.10,541 కంటే ఎక్కువే ఉంటుంది. ఎందుకంటే.. మనం బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నాం కదా. అంటే.. ఒక గ్రాము ధర 10,541–9,777 రూ.764 దాకా పెరుగుతుంది అనుకోవచ్చు. ఐతే.. మనం ఇపోర్ట్ చేసుకుంటున్నాం కాబట్టి.. ఒక గ్రాముకి రూ.1,000 దాకా ధర పెరుగుతుంది అనుకోవచ్చు.జులై నాటికి నిజంగానే బంగారం ధర ఒక గ్రాముకి రూ.1,000 దాకా పెరిగితే.అప్పుడు 3 గ్రాముల ఉంగరం కొనాలంటే.. రూ.33,000 అవ్వొచ్చు. ఆ తర్వాత కూడా బంగారం ధరలు పెరుగుతూనే ఉంటాయనే అంచనా ఉంది. ఎందుకంటే. ప్రపంచ పరిస్థితులు, భౌగోళిక ఉద్రిక్తతలు, ట్రేడ్ వార్ భయాలు, డాలర్ ఇండెక్స్ బలహీనత వంటి చాలా కారణాలు బంగారం ధరలు పెరిగేలా చేస్తున్నాయి. మధ్యలో ఎప్పుడైనా కొద్దిగా తగ్గినా, మళ్లీ భారీ పెరుగుదల ఉంటోంది. ఇటీవల రూ.3వేలు దాకా తగ్గింది. తర్వాత రూ.4వేల దాకా పెరిగింది. అందువల్ల మనం ఓవరాల్ పిక్చర్ గమనించాలి.చైనా సెంట్రల్ బ్యాంక్, ఇన్సూరెన్స్ కంపెనీలు భారీగా బంగారం కొంటున్నాయి. దీనివల్ల గ్లోబల్ డిమాండ్ మరింత పెరిగింది. భారత్‌లో జ్యూవెలరీ డిమాండ్ బాగా ఉంది. పెట్టుబడుల కోసం బంగారం సురక్షిత ఆప్షన్‌గా మారింది. అందువల్ల కూడా బంగారానికి ధర పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, బంగారం ధరలు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు కొనుగోలు చేయడం దీర్ఘకాలంలో లాభదాయకం కావచ్చు. ఉదాహరణకు. మీరు 2025 ఫిబ్రవరిలో అదే 3 గ్రాముల ఉంగరం కొని ఉంటే.. అప్పుడు దాని ధర మీకు రూ.26,500 పడేది. ఇప్పుడు రూ.30వేలు పడుతోంది. అంటే.2 నెలల్లోనే ధర రూ.3,500 దాకా పెరిగిపోయింది.ఇదే వాస్తవంగా జరుగుతోంది.బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక అనిశ్చితులు ప్రపంచంలో ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి.బంగారం కొనాలనుకునే వారు ఇప్పుడే నిర్ణయం తీసుకోవడం మంచిది, లేకపోతే ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. భవిష్యత్తులో ధర పెరిగే అంచనాలు ఉన్నాయి. ఐతే.ఇక్కడ మరో పాయింట్ కూడా ఉంది. బంగారం ధరలు కచ్చితంగా పెరుగుతాయి అని ఎవరూ చెప్పలేరు. కారణం చాలా అంశాల ప్రభావం ఈ ధరపై పడుతూ ఉంటుంది. కాకపోతే.దీర్ఘకాలిక అంచనాల ప్రకారం చూస్తే మాత్రం ధరలు పెరుగుతూనే ఉన్నాయి.అందువల్ల మీరు నగలు కొనాలి అనుకుంటే.ఇవన్నీ పరిశీలించి, స్వయంగా నిర్ణయం తీసుకోండి.

# మానవసేవయే మాధవసేవ

కొసనం రామ్ రెడ్డి. అధ్యక్షులు లయన్స్ క్లబ్ చౌటుప్పల్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ సేవ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ గౌరవ సభ్యులు. కంటి ఆసుపత్రి ట్రెజర్. లైన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్. గోశిక కరుణాకర్. సుమతి దంపతుల పెండ్లి రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కొండూరు రోడ్ చౌరస్తా వద్ద. ఉచిత బిపి షుగర్ పరీక్షలు. మరియు రోజు వారి కూలీలకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి కొసనం రామ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని. మానవసేవయే మాధవసేవ అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ జన్మదిన. మరియు వివాహ మహోత్సవాలు నిర్వహించుకునే సందర్భాలలో ఇలాంటి సేవ కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరు సమాజ సేవకులుగా గుర్తింపబడతారని అన్నారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి. కార్యదర్శి. తిరందాసు జగన్నాథ్. కోశాధికారి ఎండి అత్తర్ పాషా. సభ్యులు. కటకం ప్రశాంత్ వేముల నరసింహ. సిలివేరు మంగయ్య. దాచేపల్లి శ్రీనివాస్. కాసుల వెంకటేశం. అయ్యాడపు ప్రతాపరెడ్డి. సురోజు సత్యనారాయణ. చక్రి తదితరులు పాల్గొనడం జరిగింది..

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 19 కొండమల్లేపల్లి.






గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని నేడు దేవరకొండ పట్టణంలోని చర్చి కమాన్ వద్ద రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. ప్రపంచానికి ప్రేమ తత్వం బోధించిన దయామయుడు, సిలువపై యేసుక్రీస్తు త్యాగం మహోన్నతమైనదని ఎమ్మెల్యే గారు అన్నారు.కరుణామయుడి జీవితం మానవాళికి అందించిన సందేశమని, ప్రభు యేసు త్యాగాన్ని స్మరిస్తూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆధ్యాత్మిక శాంతి కలగాలని ప్రార్థించారు.రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్,మాజీ ఎంపీపీలు ఏడ్పుల గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, ఎంపిడిఓ డానియల్,చైర్మన్ %బాణ% జాన్, పాస్టర్ %ఖ%. వేణు,కోనేరు ప్రభు ప్రసాద్,%వీణ% టైటస్, ఐసాక్, పురుషోత్తం, నిత్యానందం, వైఎస్ కరుణాకర్, యేసురత్నం, అభిషేకం, సెలోమన్ రాజ్, ప్రశాంత్ కుమార్, విక్రమ్, కౌన్సిలర్ ఇలియాస్,మిచెల్,ప్రసన్న కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు బాబు రామ్ నాయక్,క్రైస్తవ సోదర సోదరీమణులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 19:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలోని శ్రీ భక్తీ ఆంజనేయస్వామి దేవాలయం వారికోసం సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ దర్శించుకోని ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల శనివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి శంకర్ గౌడ్ ను హైదరాబాదులో ఆయన కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ జేఏసీ చైర్మన్ హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకుపోవాలని బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ఎదిగించాలని, ఈ ఉద్యమంలో బీసీ వర్గాలను అందరినీ కలుపుకొని పోయి అంతిమంగా బీసీ రాజ్యాధికారాన్ని తెలంగాణలో స్థాపించాలని ఇందుకోసం బీసీలందరు ఉద్యమించాలని తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల బీసీ నాయకులతో మమేకమై ఉద్యమిస్తామని జిల్లా బీసీ జేఏసీ నాయకులతో పేర్కొన్నారు ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ నాయకులు ఒడ్డెపెల్లి మనోహర్ జిల్లా నాయకులు ఆడపు గణేష్, వేముల మల్లేష్, గుంటుక సోమన్న, పెద్దల చంద్రకాంత్, ఎండీ లతీఫ్ తదితరులు ఉన్నారు

# అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే బిజెపి ఎజెండా.

మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కుక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు
ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)




మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం లో శనివారం డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు చివరిరోజు ర్యాలీ గ్రామం నుండి గడపూర్ గ్రామం వరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.ఈ పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కోఆర్డినేటర్, నాయకులు, మహిళా నాయకురాలు , కార్యకర్తలు పాల్గొన్నారు..



# పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుదాం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పురపాలికలోని చందన పాఠశాలలో తేదీ 19 ఏప్రిల్ 2025 రోజున పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు. రామేశ్వరి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేసి యు.కే జి. పూర్తి చేసిన విద్యార్థులకు కాన్వకేషన్ ధృవీకరణ పత్రముల పంపిణీ కార్యక్రమం నిర్వహించడము జరిగినది. ముఖ్యఅతిథి, ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రేపటి ఉత్తమ పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడం మన ముఖ్యమైన విధి అని పేర్కొన్నారు. పిల్లలను అత్యంత సహనంతో సమయం కేటాయించి చదివించాలన్నారు. కార్యక్రమంలో చందన స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను విద్యార్థులు నిశితంగా పరిశీలించి వారి అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. ముఖ్యంగా వార్తాపత్రికల ను కొని చదివే అలవాటు తల్లిదండ్రులు నిత్యం పాటించాలని మారుతున్న కాలానుగుణంగా వస్తున్న వైజ్ఞానిక మార్పులను తాము నేర్చుకొని తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం యూకేజీ పూర్తి చేసుకున్న 45 మంది విద్యార్థినీ విద్యార్థులకు కాన్వకేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమములో, ప్రిన్సిపాల్, మరియు డైరెక్టర్ విద్యార్దుల తల్లి దండ్రులు విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 19:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,నవాబుపేట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందిన నరాల సహదేవ్, రగోజి ప్రశాంత్, మేకల పోచయ్య, లంబడి రుమాలాల్, ఎండి సాబేరునిస బేగం లకు మండల ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సాయం కింద ఒక్కొక్క కుటుంబానికి 5000 వేల రూపాయల నగదు తోపాటు నెలకు సరిపడా కిరణా సామాన్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, నల్ల రవిగౌడ్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

వరంగల్ లో కేసీఆర్ తలపెట్టిన రజోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాయికల్ మండల భూపతిపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ యాదవ్ పార్టీ మండల మరియు పట్టణ కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి పాల్గొని ఈనెల 27న వరంగల్ సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యాచమనేని మహేశ్వరరావు నాయకులు కామణి హరీష్ వాసాల రాంప్రసాద్ మంత్రి గోపి బందేల తిరుపతి సోమ రమేష్ జితేందర్ రమేష్ లక్ష్మణ్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ముకుంద రెడ్డికి ఘన నివాళు లర్పించినమాజీ ప్రజాప్రతినిధులు

ప్రజా గొంతుకు ఎలిగేడు

ఎలిగేడు మండల కేంద్రంలోని శనివారం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డి 11 వర్ధంతి సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు ఘన నివాళులర్పించారు వారు మాట్లాడుతూ ముకుంద రెడ్డి పెద్దపల్లి నియోజవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని అన్ని రంగాల్లో నియోజవర్గ ప్రజలకు మంచి చేసిన నాయకుడని కొనియాడారు. అనంతరం వృద్ధులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎలిగేడు ఉపసర్పంచ్ గొడుగుల మహేందర్ మామిడాల రమేష్ కవంపల్లి దుర్గయ్య ముత్యాల మల్లేశం తాటి పెల్లి సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# తులంబంగారం ఎక్కడ?

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ కొండల్ రావు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 19:



మెదక్ జిల్లా. శివంపేట గ్రామానికి చెందిన రాష్ట్ర బిజెపి కౌన్సిలర్ మెంబర్ కొండల్ రావు తులం బంగారం హామీ ఏమైంది అని ప్రశ్నలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం అందిస్తామని చెప్పిందని గుర్తు చేస్తూ ఆ హామీని నిలబెట్టుకోవాలని కొండల్ రావు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కొండలరావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ తీవ్రంగా విమర్శించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులే విజయ ఢంక మోగిస్తారని అన్నారు.

# సోనియా. రాహుల్ గాంధీ పై ఈడి కేసులను వెంటనే ఎత్తివేయాలి

దేశి సాయి పటేల్ నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ నేతలు సోనియా రాహుల్ గాంధీ పై ఈడి తప్పుడు కేసు చేసిందని వెంటనే కేసులను ఎత్తివేయాలని పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి రాజకీయ దృష్టి కోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టు బడులు పెడితే మనీ లాండరింగ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్లు ఆమలు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో కాంగ్రెస్ రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేక ఈడి చార్జి షీట్ లో కాంగ్రెస్ అగ్ర నేతల సోనియా రాహుల్ పేర్లను మోడీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని విమర్శించారు నేషనల్ హెరాల్డ్ కేసుల్లో సోనియా రాహుల్ గాంధీ చార్జిషీట్ లో నమోదు చేయడాన్ని ఖండించారు.

# కొండరెడ్ల అధికారిగా చందా నరేష్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని కొండరెడ్ల విభాగంలో కొండరెడ్ల అధికారిగా చందా నరేష్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన దమ్మపేట మండలం తాసిల్దారుగా పని చేస్తున్న ఆయనను భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగం ఖాళీగా ఉన్న పోస్టులో కొండరెడ్ల గిరిజనుల సంక్షేమ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినందున ఐటీడీఏ కొండ రెడ్ల విభాగం అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని, మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజనుల కుటుంబాలకు నా వంతు సహకారం అందించి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# తడిసిన ధాన్యం ను పరిశీలించిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్.మార్కెట్ యాడ్ ధాన్యము కొనుగోలు కేంద్రం నందు అకాల వర్షాల వలన తడిసినటువంటి ధాన్యమును మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సందర్శించి తడిసిన ధాన్యము వివరములు సేకరించి తడిసిన ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే రాగల మూడు రోజులు వర్షాలు వచ్చే సూచన ఉన్నందున రైతులు తమ ధాన్యపు రాశులను తార్ఫలిన్లతో కప్పుకొని ధాన్యము తడవకుండా జాగ్రత్తపడాల్సిందిగా రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ తహసిల్దార్ హరికృష్ణ మార్కెట్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ గౌడ్ కాసర్ల శ్రీనివాసరెడ్డి చింతల సాయిలు వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సాయినార్ లాబోరెటరీస్‌కంపెనీలోభారీ అగ్రిమెంట్

చేయించిన కార్మిక నాయకులు చింతల నాగరాజు
ప్రజా గొంతుక జీడిమెట్ల




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో సాయినార్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఆరవ సారి అగ్రిమెంటు చేయడం జరిగింది.మూడు సంవత్సరాల కాల పరిమితికి గాను 16000 వేల రూపాయలు, కార్మికుల ఫ్యామిలీ లకు మూడు లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి రెండు జతల బట్టలు, ఒక జత షూస్, దసరాకు 20% పర్సంటేజ్ బోనస్ ప్రతి ఉగాదికి ఒక గిఫ్ట్ ఇస్తామని సాయినార్ కంపెనీ యాజమాన్యం కార్మికులకు లిఖితపూర్వక హామీ ఇచ్చింది. శనివారం ఈ అగ్రిమెంటు ఆర్టీసీ ఎక్స్ రోడ్ లేబర్ ఆఫీసులో డి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్ రాజు ఆధ్వర్యంలో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు నాగరాజు మాట్లాడుతూ... సాయినార్ కంపెనీలో ఆరు అగ్రిమెంట్లు చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని మంచి అగ్రిమెంట్ చేసినందుకు కంపెనీ యాజమాన్యాన్ని నాగరాజు అభినందించారు.ఈ అగ్రిమెంటు జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఇప్పటివరకు ఏ కంపెనీలో ఇంత పెద్ద అగ్రిమెంట్ జరగలేదని గుర్తు చేశారు. ఇకముందు కంపెనీ ఇంకా డెవలప్ కావాలని ఇలాంటి మరి ఇంకెన్నో బ్రహ్మాండమైన అగ్రిమెంట్లు నా చేతుల మీదుగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిఎల్ శ్యామసుందర్ రాజు గ%శ్రీ% ఇంత మంచి అగ్రిమెంట్ చేసినందుకు యూనియన్ అధ్యక్షులను, కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు.ఇలాగే యాజమాన్యాలు కార్మికులు కలిసి పనిచేయడం వలన మంచి ఫలితాలు ఉంటాయని కార్మికులకు మంచి జరుగుతుందని డిసిఎల్ శ్యాంసుందర్ రాజు సూచించారు. ఈ కార్యక్రమము ఆర్టిసి ఎక్స్ రోడ్ లేబర్ ఆఫీస్ లో జరిగినది.ఈ కార్యక్రమంలో సాయినార్ కంపెనీ డైరెక్టర్స్ ఎస్పీ పుల్లయ్య నాయుడు,ఎన్ శ్రీనివాస్,హెచ్ ఆర్ మేనేజర్ నాగమణి, యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెస్ రాజు, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు,జాయింట్ సెక్రటరీలు వాసు నాయుడు, శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నిరంజన్, రాంబాబు, ట్రెజరర్ రాఘవేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ద్వారా నిరుపేద కార్యకర్తలకు సహాయం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కర్నాటి మోహన్ కుటుంబమునకు అండగా రాజేష్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకులు ట్రస్ట్ సభ్యులు ఎంఏ ఖయ్యూం మరియు నల్ల నరసింహ చేతుల మీదుగా మృతిని సతీమణి కర్నాటి చంద్రికకు 40,000 రూపాయలు నగదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవస్థానం అధ్యక్షులు గోశిక నరసింహ కాంగ్రెస్ నాయకులు గోషిక వినయ్ కుమార్ గోశిక రవి గుర్రం పాండురంగ కడవేరు వెంకటేశం గోశిక ప్రభాకర్, కర్నాటి శ్రీశైలం గోషిక నరసింహ మరియు కుటుంబ సభ్యులు కర్నాటి నరసమ్మ కర్నాటి విష్ణు గోశిక అంజయ్య స్వామి పాల్గొన్నారు అనంతరం ఎంఏ ఖయ్యూం మాట్లాడుతూ నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఆర్థిక సహాయంను పిల్లల విద్యాభ్యాసమునకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 12,45,000 లక్షల విలువగల చెక్కులను 34 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు .

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,తేదీ : 19/04/2025 మణుగూరు మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు మణుగూరు, మండలం బూర్గంపాడు, మండలంకి చెందిన 34 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 12,45,000 లక్షల విలువ గల %జవీ=ఖీ% చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ గారు, టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిచ్చ 12,45,000 లక్షల విలువగల %జవీ=ఖీ% చెక్కులను 34 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు

# పోషణా పక్షంలో భాగంగాఅన్నప్రాసన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామం అంగన్వాడి కేంద్రం 1లో పోషణా పక్షంలో భాగంగా శనివారం రోజున సామాజిక వేడుకలలో భాగంగా అన్నప్రాసన ప్రోగ్రాం ఏలె నవ్య ప్రసన్నకుమార్ దంపతుల కొడుకు నిశాంత్ కుమార్ కు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏ డబ్ల్యు టి జే సులోచన తెలియజేశారు. సులోచన మాట్లాడుతూ.ఆరు నెలల వరకు తల్లిపాలిస్తూ ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ హారము బిడ్డకు మొదలగునవి పెట్టాలి.శుభ్రత పాటించాలి ఒకే గిన్నెని వాడాలి అనుబంధ హారము క్వాలిటీ గా క్వాంటిటీగా ఫ్రీక్వెన్సీ గా ఉండే విధంగా బిడ్డకు ఇవ్వాలి.తల్లి పాలు కొనసాగిస్తూ అనుబంధ హారము బిడ్డకు ఇవ్వాలి. రెండు సంవత్సరముల వరకు ఆ తరువాత మన ఇంట్లో చేసిన ఆహారం ఇస్తూ ఉండాలి. అని చెప్పడం జరిగింది ఇందులో ఎడబ్ల్యూహెచ్ జె రాజేశ్వరి తల్లులు నవ్య సరస్వతి ప్రసన్నకుమార్ లాస్య రమ్య కళ్యాణి అశ్విని గంగా శ్రీ లక్ష్మీ రమ్య తల్లి నానమ్మ పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు కాలువ పై జరిగే జిల్లా సదస్సు ను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ఏప్రిల్ 19 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి:ఈనెల 25 న కొత్తగూడెం లో సీతారామ ప్రాజెక్టుపై జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య కోరారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు..సీతారామ కెనాల్ కాలువ నాసిరకంగా కట్టడాల పై సమగ్రంగా విచారణ జరిపించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామ పంచాయితీలను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పోడియం వెంకటేశ్వర్లు,మాలోతు రావూజా,వూకంటి రవికుమార్,నిమ్మల మధు,అమల,సోయం క్రిష్ణ,లక్ష్మీ నరసయ్య,బైరు ప్రసాద్,మంచాల సారయ్య,వర్సా శ్రీరాములు,దేవేందర్,రాఘవయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అంగడి సరుకుగా నిలబెడతారా

తెలంగాణలో జరిగే అందాల పోటీలను రద్దు చేయాలి పి ఓ డబ్ల్యు పీ వై ఎల్ డిమాండ్

ప్రజా గొంతుక ఏప్రిల్ 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట:తెలంగాణలో జరిగే అందాల పోటీలను రద్దు చేయాలి.72 వ అందాల పోటీలను వ్యతిరేకిద్దాం.... అందం అంటే బాహ్య సౌందర్యమా,అంతర్సౌందర్యమా అంటూ పి ఓ డబ్ల్యు,పి వై ఎల్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భాన్ని ఉద్దేశించి ప్రగతి శీల మహిళ సంఘం డివిజన్ కార్యదర్శి తోడం దుర్గమ్మ,ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ.మే 7 నుండి మే 30 వరకు హైదరాబాద్ లో జరిగే 72 వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు ప్రభుత్వం నిర్వహించ రాదు.మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.అందాల పోటీల పేరుతోటి ఆడపిల్లలను వ్యాపార వస్తువుగా మార్చి కార్పొరేట్ కంపెనీలు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అన్నారు.అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని గొప్పలు చెప్పుకోవడం అవివేకానికి నిదర్శనమని అన్నారు.అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ రాదని అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ఆకలి,ఆత్మహత్యలు లేని,ఆడపిల్లలపై అత్యాచారాలు లేని తెలంగాణగా మారిస్తే ప్రపంచ మోడల్ గా మారుతుందని అన్నారు.కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి కోసం ఆడపిల్లలను విలాస వస్తువుగా మార్చి,అందాల పోటీ పేరుతో కొన్ని కోట్ల రూపాయల ఖర్చు పెట్టి,మహిళలను ఈ ప్రభుత్వాలు అవమానిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అందాల పోటీలు రద్దు చేయని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పండూరి వీరబాబు పి ఓ డబ్ల్యు మండల నాయకురాలు కొండ్రు లక్ష్మి తెల్లం బంగారమ్మ సున్నం ముత్తమ్మ సోయం ఈశ్వరమ్మ జుంజూనూరి ముక్తేశ్వరి గంగాధర్ నాగమణి సుజాత వర్గీల జోగమ్మ వెంకాయమ్మ జుంజునూరి నాగరాజు సన్నం బాబురావు కాకా మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొండల్ మృతి బాధాకరం భోగే పద్మ

హైదరాబాద్ ఏప్రిల్ 19 ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు యువరాజు సతీమణి తమ్ముడు కొండల్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న టి యు జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ భోగే పద్మ కొండల్ మృతదేహం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించడం జరిగింది కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు నివాళులర్పించిన వారిలో శ్రీకాంత్. లక్ష్మి .సునీత తదితరులు పాల్గొన్నారు

# మే 20న 2025 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):









వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రాజా శ్రీ గార్డెన్లో జిల్లా సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్,ఏఐసిటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు నున్న అప్పారావు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు రాజబోయిన యాకయ్య పాల్గొన్నారు. ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ... కేంద్రంలో మూడో సారీ అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తూ కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి ముందుకు తీసుకొచ్చి వీటికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలను అనిచి వేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ 2025 -26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసింది సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది.సామాన్యులపై బారాలు మోపి కార్పొరేట్ గుత్తా సంస్థలకు పెట్టుబడుదారులకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ప్రకటించింది అన్నారు.ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానులతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వెనుక కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి ఈ సమ్మె సందర్భంగా 4 లేబర్ కోడ్లను తిప్పుకొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం కార్మిక వర్గానికి చాలా అవసరం అందులో భాగంగా వరంగల్ జిల్లాలో సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ మే నెల 20 న సమ్మెను జయప్రదం చేయాలని ఈ సదస్సులో కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం సాగర్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు,ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్,బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి యాకూబ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి కాసు మాధవి,రాష్ట్ర కార్యదర్శి గుమాస్తా సంఘం బావు రామస్వామి,ఆటో సంఘం నాయకులు సంజీవ బిల్డింగ్ సంఘం నాయకులు రాజు,మున్సిపాలిటీ సంఘం నాయకులు గాదె కుమార్,హమాలీ సంఘం నాయకులు అడపా యాదగిరి,ఏ శ్యాము ఏఐసిసిటియు నాయకులు జన్ను ప్రసంగి,జన్ను ప్రమోదు,కనక లక్ష్మీ,సుస్మిత తదితరులు పాల్గొన్నారు...

# సింగరేణి డైరెక్టర్ల సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై చర్చించాలి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 30 వేల మంది సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను త్వరలో హైదరాబాద్ సింగరేణి భవన్లో జరిగే డైరెక్టర్ల సమావేశంలో చర్చించి వారి వేతనాలను పెంచాలని కోలిండియా వేతనాలను అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు ఐ క్రిష్ణ పిలుపునిచ్చారు. ఈరోజు రైటర్ బస్తిలోని కొత్తగూడెం ఐ.ఎఫ్.టి.యు కార్యాలయ%శీ% నందు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కే.సారంగపాణి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారి ప్రసంగిస్తూ సింగరేణి మేనేజ్మెంట్ 1000 కోట్ల లాభంలో ఉందని చెబుతున్న ఎందుకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడం లేదని వారి సమస్యలను పరిష్కరించడం లేదని వారి కనీస అవసరాలు తీర్చడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఇప్పటివరకు జరిగిన సింగరేణి స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఊసే ఎత్తలేదని ఇది సరైనది కాదని వారన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల శ్రమ లేకుండా సింగరేణి లాభాల్లో లేదని ఈ విషయాన్ని సింగరేణి మేనేజ్మెంట్ గుర్తించాలని వారు అన్నారు సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు జాతీయ సెలవు దినాలను వారి వేతనాలను ఇవన్నీ రేపు డైరెక్టర్ ల సమావేశంలో చర్చించి కోల్ ఇండియా వేతనాలను అమలు చేయాలని వారు అన్నారు. ఈసారి సింగరేణి ఎన్నికల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించాలని ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్స్ ని కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని సింగరేణి క్వార్టర్స్ ను కూలగొట్టి ప్రభుత్వానికి ఇస్తూ బలవంతంగా కార్మికులను నివాసం ఉంటున్న ప్రజలను ఖాళీ చేయించడం సరైనది కాదని వారన్నారు తక్షణమే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతన చట్టాలను అమలు చేసే విధంగా ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాలరాసే 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా చేయడని వ్యతిరేకించాలని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వర్గాన్ని కట్టి బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కార్ తెచ్చే లేబరు కోడ్ ల రద్దుకై పోరాటాన్ని తీవ్రతరం చేయాలని కోరుతూ కార్మిక వర్గం అంత 139వ మేడే జరపాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కే సారంగపాణి,రాష్ట్ర నాయకులు డి ప్రసాద్,గౌని నాగేశ్వరరావు,ఎండి రాశుద్దిన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,కోశాధికారి మోతుకూరి మల్లికార్జునరావు,జిల్లా నాయకులు రావూరీఉపేంద్రరావు ,సురేష్,మారుతిరావు,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ ప్రెస్క్లబ్ మొదటి వార్షికోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ స్థాపించి ఇప్పటికి సంవత్సరం అయిన సందర్బంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామల ప్రవీణ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ పై ఆధరాభిమానాలు చూపించి, సహాయ సహకారాలు అందించిన చర్ల మండల అధికారులు, రాజకీయ నాయకులకు, ప్రజలు తోటి పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ లో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని, సమిష్టి కృషితో కలిసి ఉండే ఏదైనా సాధ్యమేనని అన్నారు. అనంతరం క్లబ్ కమిటీ సభ్యులు అందరూ కలిసి గడిచిన సంవత్సరంలో చేసిన సేవా కార్యక్రమాలు, నూతన సభ్యులను చేర్చుకోవడం, భవిష్యత్ లో జరగబోయే కార్యాచరణ గురించి సంభాషించారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షులుసామల ప్రవీణ్ (చార్మినార్ న్యూస్) ఉపాధ్యక్షులు తోటపల్లి రమణ(మీ వార్త న్యూస్), కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ (కానుక న్యూస్), సహాయ కార్యదర్శి సిరిపురపు నాగేశ్వరరావు(త్రివర్ణ భూమి), ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీతారామ్ తిరుమల కుమార్ (తెలంగాణ వార్త), కోశాధికారి గజ్జి అశోక్ (మనసాక్షి గొంతుక), మరక శ్రీను (ఎఎస్ఎన్ 24 న్యూస్) పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణంలో టీవీఎం పాఠశాల నందు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రేస్ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రారంభించారు అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ “ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి” పిలుపునిచ్చారు ప్రస్తుత కాలంలో ఆరోగ్య సేవల ఖర్చులు భరించలేని విధంగా ఉన్నాయని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన వైద్య శిబిరాలు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడ్డాయని గుర్తు చేస్తూ,ఈసారి కూడా గ్రేస్ ఆసుపత్రి సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమం మరింత విస్తృతంగా, సామాజిక బాధ్యతతో కూడినదిగా ఉందని అన్నారు.ప్రస్తుత రోజుల్లో ఆరోగ్య సేవలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం వల్ల చిన్నచిన్న వ్యాధులు పెద్ద రోగాలుగా మారుతున్న సందర్భాలు చూస్తున్నాం.ఇలాంటి పరిస్థితుల్లో ఉచిత వైద్య శిబిరాలు అనేవి ఒక మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ఇవి కేవలం వైద్యసేవలకే పరిమితముకాకుండా,ఆరోగ్యంపై అవగాహన కల్పించే వేదికలుగా కూడా పని చేస్తున్నాయని తెలిపారుఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం...

-పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్... పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం..
పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు అందిస్తామన్న ఎమ్మెల్యే నాగరాజు ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):







ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేదలకు పెన్నిదని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కే ఆర్ నాగరాజు అన్నారు.ఈ రోజు పర్వతగిరి మండలానికి సంబందించిన 49 మంది లబ్దిదారులకు రూ.15,22,500 మరియు సిఎం రిలీఫ్ ఫండ్ మరియు 97 మంది లబ్దిదారులకు 97 లక్షల 11వేల 252 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పర్వతగిరి మండల కేంద్రం లోని ఎమ్మార్వో కార్యాలయం నందు లబ్ధిదారులకు అందించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూవరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు.పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు.క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.సన్న వడ్లు పండించిన రైతులకు పద్ధతి ధరతో పాటు 500 రూ.. బోనస్ అందిస్తూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు.అలాగే పర్వతగిరి మండల పరిధి లోని జమాల్ పురం గ్రామంలో మొదటి విడతగా లక్ష రూపాయలు జమ కావడం జరిగిందన్నారు.పర్వతగిరి మండలం కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.నిరుదోగ్య యువతకోసం రాజీవ్ యువ వికాసం పథకం రాష్ట్ర ప్రభుత్వం అమ్మల్లోకి తీసుకు వచ్చిందన్నారు.పర్వతగిరి మండలం లో ఇప్పటివరకు సుమారు 2500 వరకు అప్లికేషన్ వచ్చాయి అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న సుదూర ప్రాంతాల నుంచి నా దగ్గరికి రాకుండా నా డయల్ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి మీ సమస్య చెప్తే త్వరలోనే పరిష్కార దిశగా ముందుకు వెళ్తామన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలో మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ మన వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య,చౌటపల్లి,కల్లెడ పాక్స్ చైర్మన్ గొర్రె దేవేందర్,మనోజ్ గౌడ్,డైరెక్టర్లు,స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్,మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్ మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు,ఎమ్మార్వో,ఎంపీడీవో,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో మధిర పట్టణము నందు వక్ఫ్ సవరణ చట్టము 2025 ను నిరసిస్తూ ముస్లింలకు నష్ట దాయకముగా నున్న ఈ నల్ల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ముస్లిం సోదర సోదరీమణులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై వక్ఫ్ సవరణ చట్టం 2025 రద్దు చేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలని మతతత్వం నశించాలని భారత రాజ్యాంగం వర్ధిల్లాలని సర్వ మతాల ఐక్యత వర్ధిల్లాలని వక్ఫ్ ఆస్తులు రక్షించాలని నినదిస్తూ వైయస్సార్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వద్దకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పించి అక్కడి నుండి మధిర తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి అక్కడ తహసిల్దార్ కి మెమోరాండం సమర్పించినారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాఅతి, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్ కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్ మీరా మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్ ఉపాధ్యక్షులు యండి జమీర్ షేక్ సైదులు ఎర్రుపాలెం మండల కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ కోశాధికారి షేక్ నాగుల్ మీరా బోనకల్ మండలం అధ్యక్షులు జనాబ్ షేక్ మహబూబ్ పాషా షేక్ జానీ మియా మరియు కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట రమణ గుప్తా సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు సిపిఎం నాయకులు నరసయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# అఘోరీ, శ్రీవర్షిణి లు పరారీ వారి ఫోన్లు స్విచ్ఛాఫ్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



లేడీ అఘోరీ, శ్రీవర్షిణి పరారీలో ఉన్నారు. వారి ఫోన్లు నిన్నటి నుంచి స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. అఘోరీపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. దీంతో వారిని అరెస్టు చేస్తారనే భయంతో పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.అఘోరీ-శ్రీ వర్షిణి వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరూ మ్యారేజ్ చేసుకున్నప్పటి నుంచి మరింత సంచలనంగా మారారు.వర్షిణీ మెడలో మూడోసారి తాళికట్టిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో అఘోరీ, శ్రీవర్షిణిలపై కొందరు ట్రాన్స్‌జెండర్లు విరుచుకుపడుతున్నారు. వాడు అఘోరీ కాదని. వాడొక మోసగాడని అంటున్నారు.అంతేకాకుండా అఘోరీ తన మొదటి భర్త అని రాధ అనే మహిళ మీడియా ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో అఘోరీ, వర్షిణిల వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. వారిపై పలు పోలీస్ స్టేషన్‌లలో కేసులు కూడా నమోదు అయ్యాయి. ట్రాన్స్‌జెండర్లు సైతం శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు అందించారు.పరారీలో అఘోరీఈ విషయం తెలుసుకున్న శ్రీవర్షిణి, అఘోరీ పరారీలో ఉన్నట్లు సమాచారం. వారి ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. నిన్నటి (బుధవారం) నుంచి కూడా వారిద్దరి ఫోన్లు అందుబాటులో లేకపోవడంతో హాట్ టాపిక్‌గా మారింది. అయితే వారిపై కేసులు నమోదు అయిన నేపథ్యంలో అరెస్టు చేస్తారనే భయంతో అఘోరీ, శ్రీవర్షిణి పరారైనట్లు తెలుస్తోంది. ఇక అఘోరీపై శామీర్ పేట్‌లో కేసు పెట్టిన జోగిని సంధ్య సంచలన విషయాలు తెలిపారు.ఈ మేరకు సంధ్య మాట్లాడుతూ.. “అఘోరీగాడు ఒక ట్రాన్స్ జెండర్.. వాడు ఒక ఆడపిల్లను పెళ్లి చేసుకుని వెళ్లిపోయాడు. వాడిని వెంటనే అరెస్టు చేయాలి. అఘోరీని పట్టుకుని లోపలెయ్యాయి. వాడు మా ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీలలో పరువు తీసేశాడు. వాడు ఒకవైపు అఘోరీల పరువు, మరోవైపు ట్రాన్స్ జెండర్ల పరువు తీసేశాడు. మేము బయట తిరగాలంటే తలెత్తుకోలేకపోతున్నాం. సనాతన ధర్మం.. లోకకళ్యాణమంటూ వచ్చినోడు.. ఇప్పుడు వాడి కళ్యాణం చేసుకుని పారిపోయాడు. వాడిని ఎలాగైనా పట్టుకుని శిక్షించాలి.”అంటూ డిమాండ్ చేసింది

# సాగునీటి సాధనలో ముగ్గురు మంత్రుల వైఫల్యం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు...ఖమ్మం జిల్లాలో సాగునీటి సాధన కోసం ముగ్గురు మంత్రులకు కృషి శూన్యం అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. జిల్లా సాగునీటిలో కీలకమైన సీతారామ ప్రాజెక్టు నుండి పాలేరుకు నీళ్లు నడిపించడంలో మంత్రులు కృషి ఏమిటని ప్రశ్నించారు? సీతారామ ప్రాజెక్టు పూర్తికి 18 వేల కోట్లు అవసరం ఉండగా కేవలం 600 కోట్లు కేటాయించి ఈ ప్రాజెక్టును ఎప్పటికీ పూర్తి చేస్తారని ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు? జిల్లా రైతాంగంలో చివర భూముల వరకు సాగునీటిని అందిస్తామని ముఖ్యంగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని బోనకల్ మధిర ఎర్రుపాలెం మండలాలకు చివర భూముల వరకు నీళ్లు అందిస్తామని కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు నీటి మీద రాతలుగా మిగిలిపోతున్నాయని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను మధిర ప్రాంత భూములకు అందించకుండా ప్రాజెక్టు డిజైన్ మార్చి వేరే ప్రాంతాలకు మళ్లించే కుట్ర జరుగుతుందని కుట్రలో భాగంగా బడ్జెట్లో నిధులు తగ్గింపు జరుగుతోందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఎప్పటిలోగా పాలేరు తీసుకొస్తారో స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మధిర ప్రాంత రైతాంగానికి నిధులను నీళ్లను మళ్లించే అవకాశం కలిగి ఉన్నప్పటికీ జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు? ఇప్పటికైనా ముగ్గురు మంత్రులు స్పందించి జిల్లా రైతాంగానికి ఖమ్మం మధిర వైరా పాలేరు నియోజకవర్గాలకు మేలు జరిగే ఈ ప్రాజెక్టును తక్షణం పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దీవీల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడపల్లి గోపాలరావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ సేలం నరసింహారావు మందా సైదులు బట్టు పురుషోత్తం రాచబంటి రాము పయ్యావుల ప్రభావతి మద్దాల ప్రభాకర్ పడకంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# రత్నం కృష్ణ కిషోర్ గారిని పరామర్శించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి

ప్రజాగొంతుక/ మహబూబాబాద్ ఏప్రిల్)19

నేడు వరంగల్ లో గార్డియన్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎదల్ల యాదవ్ రెడ్డి అల్లుడు వరంగల్ కాశీబుగ్గ కు చెందిన రత్నం కృష్ణ కిషోర్ ఆదివారం యాక్సిడెంట్ అవ్వగా వరంగల్ గార్డియన్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ ఈరోజు నేరుగా ఆసుపత్రికి వెళ్లి కృష్ణ కిషోర్ కు పరామర్శించారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు వారితో పాటు మహబూబాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్ ఉన్నారు



# చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యపు అధికారులు

–బీజేపీ నాయకులు ఆకుల సతీష్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నుండి సుచిత్ర వెళ్లే పైప్‌లైన్ రోడ్‌లో, ఫాక్స్ సాగర్ నాలా పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి 2021%-%22లో 56 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఎస్.ఆర్.డీ.పీ ప్రాజెక్టు ద్వారా ఈ బ్రిడ్జి నిర్మిస్తామని అప్పటి ప్రభుత్వం ప్రస్తుత ఎమ్మెల్యే వివేకానంద హామీ ఇచ్చినప్పటికీ నేటికి ఒక్క మట్టి గుండు కూడా ఎత్తలేదు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే ప్రజలను మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి పాటు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని ఆకుల సతీష్ తీవ్రంగా విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణంపై అనేకమార్లు కుత్బుల్లాపూర్ సర్కిల్, జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్‌లో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు చొరవ చూపలేదని ఆయన ఆరోపించారు.తక్షణ చర్యలు తీసుకోకపోతే జిహెచ్ఎంసి ఆఫీస్ ముట్టడిస్థామన్నారు.బ్డిజ్జి దగ్గర వాహనదారులు ఉదయం సాయంత్రం తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే నిధులు మంజూరై ఉన్న నేపథ్యంలో, ఏప్రిల్ నెలలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, వేసవి కాలంలో పనులు ప్రారంభించాల్సిందిగా ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.తద్వారా వర్షాకాలానికి ముందు బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఏప్రిల్ నెలలో టెండర్లు ఖరారు చేయకపోతే, మే మొదటి వారం లో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్,చందు,అరుణ్ రావు,శ్యామ్ కిరణ్ రెడ్డి, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయమే సన్న బియ్యం పంపిణీ.ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల ముద్దునూరు గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ముద్దునూరు గ్రామానికి చెందిన చింత సురేష్-ఇంద్ర గార్ల ఇంట్లోలో ఏర్పాటు చేసిన భోజనం తిన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంపీ పోరిక బలరాం నాయక్ గారు జిల్లా కలెక్టర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఆర్ డిఓ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం... తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు.రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని,ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ అగ్నిమాపక కేంద్రం లీడింగ్ ఫైర్ మాన్ ఆర్ అనిల్ కుమార్ సూచించారు.ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణం నందుగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు నివారణ చర్యలు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు ఎవాక్యుయేషన్ పద్ధతి ద్వారా సురక్షిత ప్రదేశాలకు తరలించటం ఫైర్ ఎక్సటింగిషర్ సిఓ టు డీసీపీ ఉపయోగించు విధానము అలాగే విపత్తులు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫైర్ మెన్లు డి నరేష్ టి ప్రసాద్ ఎం నరేష్ కే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కాలనీ అంగన్వాడి సెంటర్ 2 లో పోషన్ అభియాన్ మరియు అన్న ప్రసన్న కార్యక్రమం చేసిన అంగన్వాడీలు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :



కాకతీయ కాలనీ అంగన్వాడి సెంటర్ 2 లో పోషన్ అభియాన్ నిర్వహించడం జరిగింది మొదట వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించడం జరిగింది అలాగే ప్రతినెల పిల్లల యొక్క బరువు చూడటంతో పాటు పిల్లలకు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారము మరియు వేసవి కాలంలో పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది తధానంతరం పిల్లలకు అన్న ప్రసన్నం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుజాత,విక్టోరియా మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



# గాంధీ నగర్ లో పోషకాహార వారోత్సవాలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ లో శనివారం ఐసీడీఎస్ అంగన్వాడీ సెంటర్ లో పోషకాహర వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాబ్యాసాలు, పిల్లలకు అందజేయ వలసిన పౌష్టికాహారాల గురుంచి వివరించారు.అంగన్వాడీ అధికారి ఆర్జేడీ మోతి,సీపీడీఓ రేణుక, స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మి నాథ్, సూపెర్వైసర్ జ్యోతి, ఏ.ఎన్.ఎమ్ జగదీశ్వరి, అంగన్వాడీ టీచర్లు లలిత, నాగలక్ష్మి, జ్ఞానేశ్వరి,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యాదానం మహాదానం

విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకై పాఠశాల నిర్మాణం.
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల.
నవీన్ గుప్తా ప్రశంసించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 19 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలను నిధులు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు ఆపేయడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు,ఉపాధ్యాయుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా సహృదయంతో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజకీయాలకు అతీతంగా పాఠశాల మరమ్మతులకు ముందుకు వచ్చి దాదాపుగా 9 లక్షల వరకు తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పాఠశాల మరమ్మత్తులో భాగంగా,పాఠశాలకు డోర్లు,కిటికీలు,ఫ్యాన్లు,గ్రీన్ బోర్డ్స్,నీటి కోసం వాటర్ ట్యాంక్,పాఠశాల ఆవరణంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి మహనీయుల చిత్రపటాలు,పిల్లలకు విద్యాబోధనకు ఉపయోగకరమైన తెలుగు వర్ణమాల,పిల్లల పెయింటింగ్స్, మొదలగు పిల్లలకు సౌకర్యార్థం ఏర్పాటు చేయడం అందరికీ తెలిసిన విషయమే, శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శివంపేట పర్యటనలో భాగంగా ప్రాథమిక పాఠశాల ను సందర్శించి మోడల్ స్కూల్ కు దీటుగా తీర్చిదిద్దిన నవీన్ గుప్త ను శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి,డిప్యూటీ కలెక్టర్ నగేష్,ఆర్డీవో, ఎమ్మార్వో కమలాద్రి,డిప్యూటీ ఎమ్మార్వో షఫీవుద్దీన్,ఎంపీడీవో నాగేశ్వరరావు,పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,వ్యవసాయ అధికారులు లావణ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి,లక్ష్మీ కాంతారావు,మాధవ రెడ్డి,సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,మాజీ కో ఆప్షన్ మెంబర్ దావూద్,వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్,ప్రభులింగం గౌడ్,అరుణ్ కుమార్,కములయ్య గారి వెంకటేష్,ఈసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సద్దాం,కమ్మరి ఆచారి,ఆంజనేయులు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు-భూక్య గోపాల్ నాయక్

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 19 ఏప్రిల్ 2025.

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో,చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో, ఈ రోజు ( 19 ,ఏప్రిల్ , 2025 ) పెద్దమ గుడికి సుమారు 5 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి, లింగగిరి గ్రామంలో ఈ రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ,కాంగ్రెస్ మండల నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చిందం కుమార్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ ,మాజీ సర్పంచ్ లు - భాస్కర్, చంద్రయ్య ,గణేష్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు - సిద్దేన రమేష్, తప్పేట రమేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ ,యువజన కాంగ్రెస్ నాయకుడు మాధారపు చరణ్ కుమార్, మాజీ ఎంపిటిసి వెంకన్న, అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ ,చీకటి చిన్న రాజు ,భూక్య శ్రీనివాస్, సప్పిడి సాగర్ ,నరేష్ ప్రభాకర్, అశోక్ ,రాంచంద్రు శ్రీను ,సాల్మోన్ ,వెంకన్న ప్రణయ్, అశోక్ ,రాంచంద్రు దాసరి చిన్న కట్టయ్య ,రాకం శ్రీను ,సంపత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# కార్మికులకు ఈస్టర్ డే శుభాకాంక్షలు

ఏరియా జిఎం ఎం షాలెం రాజు
ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 19/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా సింగరేణి కార్మికులకు జనరల్ మేనేజర్ ఈస్టర్ శుభాకాంక్షలుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (ఎం షాలెం రాజు) పునరుద్ధరణ ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని గుర్తుచేసుకునే పవిత్రమైన ఈస్టర్ పండుగ సందర్భంగా కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, "ఈస్టర్ పండుగ మన జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాలు నింపుతుంది. పునరుత్థాన ప్రభువు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాగుణాలను మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాలి. సింగరేణి కుటుంబ సభ్యులందరికీ ఈ పండుగ శుభాలు కలగాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆశిస్తున్నాను," అని అన్నారు.కార్మికులందరూ ఐకమత్యంతో, సోదరభావంతో మెలగాలని, సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. క్రైస్తవ కార్మికులకు ఈ పండుగ మరింత ప్రత్యేకమైనదని, వారి విశ్వాసాన్ని, భక్తిని ఇది చాటుతుందని ఆయన పేర్కొన్నారు.



# పదవి విరమణ వీడుకోలు కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 19:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ వీడుకోలు సమావేశం గతంలో మన పిల్లుట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు పండిత్ గా విధులు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేసిన మన వెల్దుర్తి నర్సింహా శర్మ (శర్మ ) సార్ శనివారం ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో సేవలు అందించి మీరు ఈరోజు పదవికి విరమణ చేస్తున్నారు కాబట్టి మీరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మీ దాంపత్య జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటూ మన పిల్లుట్ల %౦౦౩% టెన్త్ క్లాస్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన వారూ పిల్లుట్ల గ్రామ ప్రియమైన విద్యార్థి కుమ్మరి నాగరాజు.

# స్నేహ మధురిమను పంచుదాం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రిన్సిపల్ కే.సరోజనమ్మ అధ్యక్షతన ఒత్తిడి, వైఫల్యాలను,జీవిత సవాళ్లను ఎదుర్కొనేల విద్యార్థినిలను సిద్ధపరచడం కొరకు" చెలిమి"కార్యక్రమం నిర్వహించనైనది.కార్యక్రమ ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు బడుగు శ్రీరాములు పాల్గొని ప్రసంగించారు.చెలిమి అంటే స్నేహమని, స్నేహమాధుర్యాన్ని తోటి విద్యార్థులకు పంచడం ద్వారా మానసిక ప్రశాంతతను కలిగించవచ్చునని అన్నారు. విద్యార్థినిలు అవరోధాలు కలిగినప్పుడు ధైర్యంతో ఎదుర్కోవాలని ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా జీవించాలని ప్రతిరోజును,ప్రతిక్షణం ను గొప్పగా ఉపయోగపడే విధంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.మనసులో విరుద్ధ ఆలోచనలు చేరకుండా ప్రతినిత్యం యోగా చేయాలని తెలపడం జరిగింది.కార్యక్రమ విశిష్ట అతిథిగా విచ్చేసిన పాలకుర్లా శివయ్య గౌడ్ స్వారక ఫౌండేషన్ చైర్మన్ పాలకొల్లు మురళి గౌడ్ మాట్లాడుతూ గురువుల ఎడల పూజ్య భావము, మరియు సమయపాలన క్రమశిక్షణను అలవర్చుకొని ఈ దశలోని ఒక లక్ష్యమును ఏర్పాటు చేసుకొని లక్ష సాధనకై కృషి చేయాలని అన్నారు.మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు.ప్రిన్సిపాల్ కే సరోజనమ్మ మాట్లాడుతూ విద్యార్థులు నిరాశ నిస్పృహలకు గురికాకుండా వినయ విజ్ఞానాలను వినమ్రతను పెంపొందించుకోవాలన్నారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు వారి స్పందనను వినిపించారు.ఈ కార్యక్రమంలో ఏం స్వాతి, బి స్వాతి,ఆర్ నాగలక్ష్మి ఉషారాణి పద్మజ మొదలగు టీచర్లు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

పిఎసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి డి నాగవరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు.సంఘం అధ్యక్షులు రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని అరబెట్టుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తున్నందున తమ ధాన్యరాశులపై టార్పలిన్లు కప్పుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రంలో లారీలు రావడానికి మట్టి పోయించవలసినదిగా సంఘ అధ్యక్షుల గారిని కోరగా వెంటనే స్పందించి మట్టిని పోయించవలసినది గా కార్యదర్శి కి తెలుపనైనది.ఈ యొక్క కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై.రమేష్,ఇంచార్జ్ బొమ్మ అనిల్ కుమార్, రైతులు సుర్కంటీ సత్తిరెడ్డి సుర్కంటి పద్మా రెడ్డి జనిగల శ్రీశైలం పినింటి శ్రీనురెడ్డి దేశట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# డైట్ కరీంనగర్ ప్రతినిధి కోల సునీత ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో శనివారం ఎంపీపీ ఎస్ , జడ్పీహెచ్ఎస్ ధూళికట్ట పాఠశాలలో ఎన్రోల్మెంట్,ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ డైట్ కరీంనగర్ ప్రతినిధి కోల సునీత ట్రైనీ టీచర్ పాఠశాలను పరిశీలించారు పాఠశాలలో మౌలిక వసతులు తరగతి గదులు విద్యార్థుల సంఖ్యను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఇంచార్జ్) జడ్.పి.హెచ్.ఎస్ చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిట్టపల్లి యుగంధర్, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీశైలం, సిఆర్పి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 19 ఏప్రిల్ 2025.



చెన్నారావుపేట మండలం, జీడిగడ్డ తండాలో వివాహ వేడుకలో పాల్గొని లినూతన దంపతులు నవ్య-హరిప్రసాద్ లను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామెరుప్పల శేఖర్, సీనియర్ నాయకులు సంగెం శంకర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చ జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చ అధ్యక్షులు కొనకటి నవీన్ రెడ్డి, ఈదునూరి విజయ్ కుమార్, గుల్లపల్లి రాజు ,హరీష్ ,సుమన్, ఆర్య, ఊమ్లా, దేవేందర్ కుమార్, సన్నిహితులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మ తులం బంగారం ఎక్కడ అని ప్రశ్నిస్తే.కాంగ్రెస్ పార్టీకి ఉలికిపాటు ఎందుకు?

సబితమ్మ పేదల పక్షాన తులం బంగారం ఎక్కడ అని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు ఇంత ఉలికిపాటు బీఆర్ఎస్ పార్టీ కందుకూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి అన్నారు

ప్రజాగొంతుక ప్రతినిది,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల్ సబితాఇంద్రారెడ్డి ని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు అని బీఆర్ఎస్ పార్టీ కందుకూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన విలేకరుల తో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ..సబితమ్మ పేదల పక్షాన తులం బంగారం ఎక్కడ అని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు ఇంత ఉలికిపాటు.ప్రజల చేత ఎన్నుకోబడ్డ సబితమ్మ అనుక్షణం ప్రజల పక్షాన కొట్లాడుతుంది అన్నారు.సబితమ్మ పైన నమోదైన అక్రమ కేసుల పైన మాట్లాడుతున్న కొంత మంది అవగాహన లేని నాయకులు ఆ కేసులు ఎందుకు నమోదు అయ్యాయో తెలుసుకుంటే బాగుంటుంది అన్నారు.మన స్థాయి కి తగ్గ మాటలు మాట్లాడితే బాగుంటుంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించడం జరిగింది.మహేశ్వరం నియోజకవర్గం ప్రజల గుండెల్లో ఉన్న నాయకురాలు సబితమ్మ అన్నారు.పేదల పక్షాన మాట్లాడడం తప్పా అని అడుగుతున్నాం.బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు చేయలేదు కాబట్టే మీకు ప్రజలు అధికారం కట్టబెట్టారు.మరి మీకు కొంచెం అయినా సిగ్గు ఉంటే 100 రోజుల్లో అమలు చేస్తా అన్న హామీలు అమలు చేయాలి అని ప్రశ్నిస్తే ఎందుకు తట్టుకోలేకపోతున్నారు.ఇక ముందు అయినా ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా మీ పార్టీ పెద్దల పై ఒత్తిడి తీస్తే బాగుంటుంది అన్నారు.ఇక పైన సబితమ్మ పైన వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు అని హెచ్చరించడం జరిగింది.

# సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న ఫైనాన్స్ .

జలగలా పీడిస్తున్న ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలి.పెద మహిళలకు ఉచితంగా రుణాలు అందించాలి.
బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్ని వర్తింపజేయాలిగ్రామ సమైక్యల ద్వారా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించాలి.
విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ నాయకులు డిమాండ్ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

సామాన్య ప్రజలను మైక్రో ఫైనాన్స్ సంస్థ లు నడ్డి విరుస్తున్నయనీ ఆటువంటి ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలని,ఆ సంస్థల వల్ల అనేకమంది పేద మహిళలు అభాసపాలై ఆత్మహత్యలే శరణ్యంగా చనిపోవడం జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ కె వి పి ఎస్ సి మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన బోనకల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల పుట్టకొచ్చాయని వెంటనే వాటిపై కొరడా రులోపించి ప్రభుత్వం సుమోటోగా తీసుకొని ఆ సంస్థలను మూసివేయాలనివారు తెలిపారు అట్టి సంస్థ లను మూసి వేసే బాధ్యత అధికారులకు అప్పజెప్పాలని వారు తెలిపారు పల్లెలలో పెన్ను భూతముల పట్టిపీడిస్తున్న ఈఫైనాన్స్ సంస్థలు వైపు అమాయకులు ప్రజలు వెళ్లకుండా డ్వాక్రా గ్రామ సమైక్యల ద్వారా పల్లెల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళలను చైతన్య పరచాలని వారు డిమాండ్ చేశారు అనేకమంది దళిత బిడ్డలు, నిరుపేద కుటుంబాలు రోడ్డున పడి ఏమి చేయలేని దిక్కుతోచని స్థితిలో అభాగ్యులవుతున్నారని దీన్ని వెంటనే ప్రభుత్వం స్పందించి అట్టి కుటుంబాలు ఆదుకోవాలి అన్నారు అంతే కాకుండా పేద మహిళలకు ఉచిత రుణాలు అందించాలని డ్వాక్రా గ్రూపుల ద్వారా అనేకమైన రుణాలు పూర్తిస్థాయిలో వడ్డీ లేకుండా నేరుగా బ్యాంకులు ద్వారా మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఎటువంటి బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రుణాలు మంజూరు చేసి తద్వారా పేద కుటుంబాల అభ్యున్నతికి పాటుపడాలని వారు కోరారు ఆర్థికంగా వెనకబడినటువంటి పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు నోముల పుల్లయ్య, ఏసుపోగు బాబు, మంద సత్యానంద, బంక శీను, తదితరులు పాల్గొన్నారు.




# కాట్సన్ మ్యాట్రెస్ గోడ పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 19 (ప్రజాగొంతుక) :

కాట్సన్ మ్యాట్రెస్ గోడ పత్రిక ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు లతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాట్సన్ మ్యాట్రెస్ అనేది 100% సేంద్రీయ సహజ లాటెక్స్‌తో తయారైన మ్యాట్రెస్, ఇది మోకాళ్ల నొప్పులు మరియు వెన్ను నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన నిద్రను అందించేందుకు రూపొందించబడింది. ఆయన తెలియచేసారు. మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.



# వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

రాష్ట్ర బిజెపి కౌన్సిలర్ నెంబర్ కొండలరావు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 19:

మెదక్ జిల్లా శివంపేట మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో గత రెండు రోజులుగా వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆర్థిక సహాయం అందించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు అని అన్నారు. పంట నష్టంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం తక్షణ సహాయం క్రింద నిధులను విడుదల చేసి వారికి అందే విధంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఓ పత్రిక ప్రకటనలు కొండల్ రావు తెలిపారు.




# ఈడి ఆఫీస్ ముట్టడి..

కందుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్
ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

ఐవైసి జాతీయ అధ్యక్షులు ఉదయభాను చీఫ్ జి మరియు రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈడి ఆఫీస్ ముట్టడి ముట్టడి చేయడం జరిగింది . బిజెపి ప్రభుత్వం నియంతల ప్రవర్తిస్తూ ప్రశ్నించే వారిని అణిచివేత గురిచేస్తూ సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ మరియు ఇతర సీనియర్ నాయకుల పై అన్యాయంగా చార్జి సీటు వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈడి ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు సుభాన్ యాదవ్ కందుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఫయాజ్ నవీన్ అనిల్.. తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం

ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘనకు పలువురి ప్రశంసలు
ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) రాజు యాదవ్




హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హై స్కూల్) ఆవరణలోని ప్రాథమిక పాఠశాల యందు శనివారం రోజున ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశంజరిగింది. ఈ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, మాడుగుల ఫ్రాన్సిస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, స్థానిక పాత్రికేయుడు కేసరి. మధుకర్ రావు, పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి మాడుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ... క్రమశిక్షణ తో పాటు సక్రమమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలని చక్కటి విద్యతో విద్యావంతులు కావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘన ఈ పాఠశాలలో పనిచేయడం విద్యార్థుల అదృష్టమని, అలాగే మేఘన కూడా మంచి విద్యాబోధనతో, అంకుటీత దీక్షతో నాణ్యమైన విద్యను నాలుగో తరగతి, కొత్తగా ఐదో తరగతి విద్యార్థులకు బోధించిందని ,ఇంకా విద్యాబోధన చేస్తూ, వృత్తిలో మేఘన రాణించాలని, అంచెలంచెలుగా ఆమె ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు. మరో అతిథి అయిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం మాట్లాడుతూ... ప్రధానోపాధ్యాయురాలు అయినా కుమారి శనిగరపు మేఘన ఈ పాఠశాలలో కొత్తగా ఉద్యోగంలో చేరి ఒక కొత్త ఆలోచనతోటి ఐదవ తరగతి పిల్లలు పరీక్షలు రాసిన తర్వాత వారు మళ్ళీ ఆరో తరగతి చదవాలి కాబట్టి ఐదవ తరగతి విద్యార్థులకు పాఠశాల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయురాలు మేఘనను కొనియాడారు. ఇంకా మేఘన సరికొత్త కార్యక్రమాలు, కొత్త విషయాలతో భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేయాలని పాఠశాల అభివృద్ధికి, సరైన విద్యను విద్యార్థులకు అందించడం కోసం మా యొక్క సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మేఘన మొదటి పోస్టింగ్ హుజురాబాద్ ప్రాథమిక పాఠశాలకు కావడం చాలా సంతోషమని వేల్పుల రత్నం తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి చదివిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మరొక అతిథి స్థానిక పాత్రికేయుడు కేసరి మధుకర్ రావు మాట్లాడుతూ....ప్రతి పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత చదువులు కాలేజీలో చదువుకోవడానికి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోల సమావేశం నిర్వహించుకుంటారని, కానీ ప్రధానోపాధ్యాయులైన కుమారి శనీగరపు మేఘన ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ హైస్కూల్ లో మరియు గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదువుకోవడానికి వెళ్తున్న విద్యార్థుల కోసం ఈ వీడ్కోల సమావేశం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు."విద్య లేనివాడు వింత పశువు"అని విద్యార్థులు ఆరో తరగతి నుండి చాలా చక్కగా ఏకాగ్రతతో మంచి నడవడితో, క్రమశిక్షణతో బాగుగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను ఎల్లప్పుడూ గౌరవించాలని అలాగే చదువుతోపాటుగా విద్యార్థులు తమకు తోచిన రంగాలలో క్రీడలు, సాహిత్యం, నృత్యం, సంగీతం, పాటలు, నటన, తోపాటు విద్య మరియు వైద్య రంగంలో ప్రతిభ కనబరచి, తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని అన్నారు. పాఠశాల హిందీ సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హుజురాబాద్ లో ఒకటో తరగతి నుండి 5వ తరగతి చదువుకొని పై తరగతి కోసం పోతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన గారిని, ముఖ్య అతిథులుగా వచ్చిన ఫ్రాన్సిస్ , అలాగే ఎన్నో సలహాలు సూచనలు అందిస్తున్న వేల్పుల రత్నం, అలాగే సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను ప్రజలకు చేరవేసె వార్తాపత్రిక మిత్రుడు కేసరి మధుకర్ రావుకి, అలాగే విద్యార్థినీ విద్యార్థులు పై తరగతికి పోతున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల శుభాభినందనలు తెలియజేశారు.సంపత్ మాట్లాడుతూ.. కుమారి మేఘనా మేడమ్ జిల్లా డీఎస్సీలో మొదటి ర్యాంకు తెచ్చుకొని అక్టోబర్ మాసంలో ఇదే పాఠశాలలో పోస్టింగ్ తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మేఘన ముందు ముందు ఎంతో మర్యాదగా, వినయంగా, సమన్వయంతో, ప్రేమానురాగాలతో ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని ఆశిస్తూ అభినందించారు.ఆ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన కుమారి మేఘన మాట్లాడుతూ.... విద్యార్థులు మంచిగా చదువుకొని ఆటపాటలతో రాణించాలని, క్రమశిక్షణతో చక్కటి చదువుతోపాటు తల్లిదండ్రులను, గురువులను పెద్దలను గౌరవించాలని, అలాగే మీ ప్రతిభను గుర్తించాలని ఆమె కోరారు. కార్యక్రమానంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రైతుల భూములకు భరోసా భూభారతి.

భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా. ప్రజల కోసం, ప్రత్యేకించిభూభారతి చట్టం. భూభారతిలో 4 మాడ్యూల్స్ ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుంది.
అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.. ప్రజా గొంతుక న్యూస్ ( ప్రతినిధి) రాజు యాదవ్




రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం హుజురాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో దళిత రత్న అవార్డు పొందిన మండల దళిత యువశక్తి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సిములు దంపతులను పిఎస్ హెచ్ఎంఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్ శాఖ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దళిత జాతి బిడ్డకు అరుదైన గౌరవం రావడం గర్వాంగా ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎమ్మార్పియస్ నాయకులు నాగని వెంకట్ రాములు,గుండుమల్ల బందయ్య ఏపీఎం పూడూర్, సాల్విడ్ వెంకట్ స్వేరో జిల్లా కార్యదర్శి,ఎడ్ల కాడి మొగులయ్య ఎమ్మార్పియస్ మండల ఉపాధ్యక్షులు,తుప్పలి వెంకట్ రాములు తాలూకా అంబేద్కర్, స్వేరో సంఘాల ప్రచార కార్యదర్శి, గుండుమల్ల చిన్న నర్సింహులు, వెంకట్ పాల్గొన్నారు.

# 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 19 (ప్రజాగొంతుక) :



మాజీ మంత్రి, సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ భవన్ లో ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ 2001లో పార్టీ స్థాపించినప్పుడు తెలంగాణలో ఈ పార్టీ ఉంటదా లేదా అని చెప్పి వీలు తెలంగాణ ఎప్పుడు తీసుకురావాలని ఆ రోజు అవహేళన చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారని అటువంటి సమయంలో పార్టీని స్థాపించి 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణను తీసుకొచ్చి పది సంవత్సరాలు పరిపాలించి ఎన్నో సంక్షేమ పథకాలు చేసి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టినారని అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కూడా కేసీఆర్ ది అని అందుకే జిహెచ్ఎంసి లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ పెద్ద ఎత్తున 27న జరిగే సభకు తరలివచ్చి దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, కొమిరిశెట్టి సాయిబాబా, ముఖ్య నాయకులు వాళ్ళ వాలా హరీష్ రావు, మారబోయిన రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీకాంత్ ముదిరాజ్, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, అల్లావుద్దీన్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపు శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్రావు, వెంకటేష్ యాదవ్, మల్లేష్, మల్లారెడ్డి, సలీం, సాయి గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# వరదనీటి కాలువ నిర్మాణ పనులపై ఎస్ ఎన్ డి పి అధికారులతో....

కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 19 (ప్రజాగొంతుక) :



మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరదనీటి కాల్వ నిర్మాణ పనులపై పరిసర ప్రాంతా కాలనీల ప్రజల విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుల పై గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఎస్ఎన్డిపి గౌరవ చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు , సంబంధిత అధికారులు,కాలనీ వాసులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎఫ్సీఐ వీడియా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శనివారం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఎస్ఎన్డిపి అధికారులతో గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మిస్తున్నటువంటి వరద నీటి కాలువ నిర్మాణ పనుల మార్పు చేర్పుల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినదని, గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు చేపట్టినటువంటి వరదనీటి కాల్వ నిర్మా ణ పనులను, పరిసర ప్రాంతా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు వరదనీటి కాలువ నిర్మాణం పై అధికారులతో కలసి సమావేశం నిర్వహించిన అనంతరం మార్పు చేర్పులు చేయడం జరిగినది అని, వరదనీటి కాలువ నిర్మాణం మార్పు చేర్పులపై అధికారులు సానుకూలంగా స్పందించడం జరిగినది, అని త్వరలోనే వరదనీటి కాలువ నిర్మాణం పనులను పున ప్రారంభించి పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలపడం జరిగినదని, కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు డి ఈ వాసిధర్, ఎఈ వెంకటేష్ కాలనీ వాసులు, రవీందర్ రెడ్డి, సమ్మెట ప్రసాద్, సుప్రజ, ఉమాకిషన్, జగన్, వెంకట్, సీతారాం శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

# భూభారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 19 ఏప్రిల్ 2025.



నర్సంపేట నియోజకవర్గం,దుగ్గొండి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ,ధరణి పేరుతో గత పాలకులు గ్రామాల్లో విచ్చలవిడి నమోదులు చేశారని,గ్రామాల్లో వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని,చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి, జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి, సమస్యలను మరింత క్లిష్టతరం చేశారని వివరించారు.భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారు. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా లను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నారు.భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చామని పేర్కొన్నారు.ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారని ,భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి గారు, ఆర్డీవో ఉమారాణి గారు, దుగ్గొండి మండల ప్రత్యేక అధికారి(జిల్లా ఉద్యానవన అధికారి) సంగీతలక్ష్మీ, వ్యవసాయ శాఖ ఏడీ దామోదర్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, దుగ్గొండి మండల అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఊరు మారాలంటే..కాంగ్రెస్ ఉండాలి

కోళ్లపడకల్‌లో కాంగ్రెస్ పార్టీ సేవా కార్యక్రమం
ప్రజాగొంతుకప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా తిరిగి,ఎవరికి ఇల్లు లేదో,పింఛన్ రాలేదో,గవర్నమెంట్ నుంచి ఏదీ పడలేదో వాళ్లని గుర్తించాం.ఉచిత కరెంటు, ఫ్రీ బస్సు,రైతు రుణమాఫీ,సీసీ రోడ్లు,వీధిలైట్లు %-% ఏ పథకం అయినా అర్హులకి అచ్చుగుద్దాలే మా టార్గెట్. పేదోడికి ఎక్కడ అన్యాయం జరిగిందో,మా నాయకులు ఒక్క ఇంటి కూడా మిగలకుండా వెళ్లి మాట్లాడి,సమస్యలన్నీ లెక్కలేస్కుంటూ వచ్చారు. నాయకులు,యూత్ నేతలు అందరూ జతకట్టుకుని ఊరంతా చుట్టేశారు.ఈ మొత్తం కార్యక్రమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహ్మా, పిఏసిఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ,జాల చంద్రమౌళి,జాలకృష్ణ,కొమ్ము నరసింహ,మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,చేపంగి ప్రవీణ్, నందిగామ కృష్ణ,ఆవుల మాణిక్యం,సంగం భాస్కర్ గౌడ్,కట్టెల రాజశేఖర్,ఆవుల నరసింహ,జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# భూ భారతి చట్టం పై అవగాహన.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 19 :

మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలో రైతు వేదికల నిర్వహించిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ అన్నారు. భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ సాదా వినామ దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు వస్తాయని నిర్ణీత గడువులోపు భూమి మ్యూ టేషన్ దరఖాస్తుల పరిష్కారం అవుతుందని చెప్పారు. ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయిస్తామని పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కమలాద్రి చారి, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీవో, తహసిల్దార్ సిబ్బంది మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉన్నత అధికారులు, మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

# క్రైస్తవుల రన్ ఫర్ జీసస్ ర్యాలీ

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల ఏప్రిల్ 19 :




హన్మకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలో పాస్టర్స్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ ఎల్ఐసి ఆఫీస్ నుండి బస్సు డిపో వరకు ర్యాలీ నిర్వహించారు రన్ ఫర్ జీసస్ అనగా శుక్రవారం గుడ్ ఫ్రైడే దినమలోక మానవాళి పాపాల కొరకు గోల్గొత్త కొండపై రోమీయుల సామ్రాజ్యం ఏసుక్రీస్తును శిలువేశారు ఏసుక్రీస్తు ప్రభువు సిలువపై మరణించాడు,(మత్తయి 28:6,ఆయన ఇక్కడ లేడుబీ తాను చెప్పినట్టే ఆయన లేచి యున్నాడుబీ) అందుకు ఆదివారం రోజున యేసుక్రీస్తు మరణం తిరిగి లేచిన దినముగా ప్రకటించుట గూర్చి ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ మిషనరీ ఇంచార్జ్ రేవ,ప్రత్యూస్ బాబు,పరకాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్.ఎస్ఎల్,దేవదాస్,సెక్రెటరీ బోట్ల శ్యామ్ పాల్, ట్రెసర్ కే కొటేషశ్వర్, వైస్ ప్రెసిడెంట్ జి,శ్రీకాంత్ జాయింట్ సెక్రటరీ ఏ,ఎలీషా,ఏలీయా పాస్టర్ మోసెస్ పాస్టర్ జన్ను రాజు పాస్టర్ మొగిలి పాస్టర్ సంజీవ పాస్టర్ సాల్మన్ పాస్టర్, ఐ,కొర్నెల్ పాస్టర్, పెండెల శ్రీనివాస్ జన నిర్ణయం తెలుగు దినపత్రిక రిపోర్టర్ కాశీబుగ్గ ఏరియా వరంగల్, కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సి విభాగం అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ సంపత్,పసుల అన్న స్వామి, బొచ్చు జెమిని, దొమ్మటి బాబురావు, బొచ్చు సంపత్ దుప్పటి రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ప్రేమ్ వరుణ్ అశోక్ సచిన్ రాజేష్ వివిధ సంఘాల సభ్యులు మడికొండ జేమ్స్, ఒంటేరు ప్రవళిక,ఒంటేరు మనోహర్ మడికొండ జనార్ధన్ ఒంటేరు ప్రమోద్, ఒంటేరు అమర్నాథ్, బొచ్చు అనిల్, బొచ్చు భద్రయ్య, శాంతి కుమార్, ఆంటోని, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం

విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్-చక్రపాణి
ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని ప్రజలకు తెలియజేయబడినది ఏమనగా,132 కెవి కందుకూరు సబ్‌స్టేషన్ నుండి లైన్లు వేయుటకు గాను 20-04-2025 ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది.ఈ సమయంలో క్రింది ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలగనుంది:బాధిత ప్రాంతాలు:రెన్యూసిస్,ప్లాస్టిక్ పార్క్,మంఖల్ ఇండస్ట్రియల్ ఏరియా,ఫ్యాబిసిటీ ఇండస్ట్రియల్ ఏరియా,మలబార్ గోల్డ్,విప్రో,ప్రీమియం,రాంకీ,కావూరి హిల్స్,విశాల్,ప్రజయ్, బి టి ఆర్,ఎలక్ట్రానిక్ సిటీ,ఇమాంగూడ,మంఖాల్,శ్రీనగర్,రాచలూరు గేట్,పెద్దమ్మ టెంపుల్ మరియు మండల పరిధిలోని వ్యవసాయ ప్రాంతాలు.అదేవిధంగా, జెమ్స్ పార్క్ సబ్‌స్టేషన్‌లో అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయుటకు గాను హార్డ్‌వేర్ పార్క్ ప్రాంతంలో కూడా అదే సమయానికి (ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు) విద్యుత్ అంతరాయం కలుగుతుంది.అందువల్ల, ప్రజలు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకొని సహకరించగలరు.చక్రపాణి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ ( ఏ ఈ ),మహేశ్వరం మండలం.



# లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో హత్య

షాద్‌నగర్‌లో వీడిన హత్య కేసు మిస్టరీ"జై బాలయ్య" పచ్చబొట్టు ఆధారంగా నిందితుడి గుర్తింపు
ఇంచార్జి డీసీపీ శ్రీనివాస్ మీడియా సమావేశంలో వివరణ ఒకరు అరెస్టు %-% కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం
షాద్ నగర్/ఏప్రిల్ 19/ప్రజా గొంతుక








షాద్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు కొన్ని రోజులలోనే ఛేదించడంలో విజయం సాధించారు. లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో జరిగిన ఈ హత్యలో పోలీసుల సునిశిత దర్యాప్తుతో నిందితుడు పోలీసుల చెరలోకెక్కాడు.హత్య వివరాలు:ఏప్రిల్ 12న లింగారెడ్డిగూడెం శివారులోని ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలోని ఎన్‌హెచ్ 44 రోడ్డుపక్కన 30 ఏళ్ల వయసు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి శవాన్ని గుర్తించారు. గొంతు కోసి, కడుపు, ఛాతీలో కత్తిపోటులతో హత్య చేశారు. అతడి చేతిపై ఉన్న "జై బాలయ్య" అనే పచ్చబొట్టు ఈ కేసులో కీలక ఆధారంగా మారింది. కేసు నంబర్ 395/2025గా బుక్ చేయగా, టౌన్ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ ప్రారంభమైంది.హత్యకు నేపథ్యం:ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా చిన్నదేవులపురం గ్రామానికి చెందిన సాయి రాహుల్ (23) హత్యకు గురయ్యాడు. అతడి స్నేహితుడు, అదే గ్రామానికి చెందిన శాఖమూరి వెంకటేష్‌తో ఆన్లైన్ బెట్టింగ్ వల్ల కలిగిన డబ్బుల గొడవ హత్యకు దారి తీసింది. రూ.15 లక్షల వరకు బెట్టింగ్‌లో ఓడిపోయిన రాహుల్, రూ.3 లక్షలు కోల్పోయిన వెంకటేష్‌కు డబ్బులు ఇవ్వనని స్పష్టంగా చెప్పాడు. దీనితో అతడిని హత్య చేయాలని వెంకటేష్ స్నేహితుడితో కలిసి కుట్ర పన్ని కత్తులు కొనుగోలు చేశాడు.ఏప్రిల్ 12 రాత్రి 10:30 గంటల సమయంలో లింగారెడ్డిగూడెంలో రాహుల్‌ను మద్యం సేవించి, కత్తులతో దాడి చేసి హత్య చేసి, శవాన్ని అక్కడే వదిలేశారు. అనంతరం అద్దెకు తీసుకొచ్చిన కారు, బైక్‌లపై అక్కడినుంచి పారిపోయారు. హత్యకి ముందుగానే వెంకటేష్ సుపారి పేరుతో నిందితులకు డబ్బులు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల పురోగతి:షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో డీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శరత్, ఇతర సిబ్బంది హత్య కేసు దర్యాప్తును చేపట్టి, నిందితుడిని ఆరంఘర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. టెక్నికల్ సపోర్ట్ సిఐ సంజయ్ కుమార్, ఎస్ఓటీ, అదనపు డీసీపీ రామ్‌కుమార్, ఏసీపీ హుస్సేన్ నాయుడు బృందాలు కేసు ఛేదనలో సహకరించాయి. వారికి రివార్డు ఇవ్వాలని పై అధికారులకు సూచించామని ఇంచార్జి డీసీపీ శ్రీనివాస్ మీడియాకు తెలిపారు.



# ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 19 (ప్రజాగొంతుక) :

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని గంగారాం లో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగారాం లో ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఏర్పాటు చేయడం అభినందనియమని , ప్రజలకు కావాల్సిన అన్ని రకాల నగలు అందుబాటులో సరమైన ధరలకు లభించడం సంతోషకరమైన విషయం అని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నగలు లభించడం గొప్ప విషయం అని, వినియోగదారులు దేవుళ్ళతో సమానము కావున వారి అభిరుచికి తగ్గట్టు వారి మన్ననలు పొంది జ్యువెలర్స్ రంగంలో దినదీనాభివృద్ధి చెంది మార్కెట్ లో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని నిర్వాహకులను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి బిఆర్ఎస్వై పాదయాత్ర అభినందనీయం : కేటీఆర్

ప్రజా గొంతుక న్యూస/ చౌటుప్పల్



వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గం లో టిఆర్ఎస్వి బిఆర్ఎస్వై ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి వెళ్లడం జరిగిందని. ఈ పాదయాత్రను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద,బిఆర్ఎస్ పార్టీ మీద ఉన్న మీ అభిమానానికి ధన్యవాదాలు, మండుటెండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేయడం అభినందనీయమని భవిష్యత్ మనదే అంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ భరోసా కల్పించారని బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు.నలపరాజు రమేష్ తెలియజేశారు.



# కమీషనర్ దృష్టికి బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎం.ఎల్.సి.కోదండరాం వినతి పత్రం అందజేశారు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):బస్తీ దవాఖానాలలో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ కు ప్రభుత్వ ఉత్తర్వుల జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇటీవల పెరిగి వస్తున్నాయి.సపోర్టింగ్ స్టాఫ్ ల యొక్క బేసిక్ వేతనములో జి.ఎస్.టి,ఇతర మినహాయింపులు చేయడం వలన సపోర్టింగ్ స్టాఫ్ కు చేతికి జీతం కేవలం రూపాయలు 9917 రావడం జరుగుతుంది.కాని కనీసం వేతనం 13600 నగదు రావలసి ఉన్నదని ఎమ్.ఎల్.సి.కోదండరాం వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు.సపోర్టింగ్ స్టాఫ్ కు జూన్ 2021 నుండి వేతనాలు పెరగాల్సి ఉన్నదని పెరిగిన వేతనాలు జూన్ 2021 నుండి ఇప్పించాలని ,2019 సంవత్సరం లో మెరిట్ పద్దతి లో నియామాకమై నియామాక పత్రాలు కలిగి కాంట్రాక్ట్ విధానం లో నియామకమై 6 సంవత్సరాల నుండి నుండి కాంట్రాక్టు విధానం లో పనిచేస్తున్న ఉన్న సపోర్టింగ్ స్టాఫ్ ను కాంట్రాక్ట్ విధానం నుండి మార్పు చేసి ఇటీవల ఏజెన్సీ లకు అప్ప జెప్పడం తిరిగి ఇట్టి సపోర్టింగ్ స్టాఫ్ ను కాంట్రాక్ట్ విధానం లో పని విధానం ను అమలు చేయుటకు,మిగతా సపోర్టింగ్ స్టాఫ్ ను కూడ కాంట్రాక్ట్ విధానం అమలు చేయించాలని బస్తి దావఖన ఏర్పాటు అయిన 2018 నుండి వివిధ సంవత్సరముల లో కాంట్రాక్టు/ ఔట్ సోర్సింగ్ లలో నియామకమై నేటి వరకు పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ ల యొక్క వేతనాలలో మినహాయించిన ప్రావిడెంట్ ఫండ్ కాంట్రిబ్యూషన్ అమౌంట్ లు సపోర్టింగ్ స్టాఫ్ అకౌంట్ లలో పూర్తి పెండింగ్ పీరియడ్ అమౌంట్ ను స్టేట్ హెల్త్ సొసైటీ,డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ,ఏజెన్సీల నుండి జమ చేయించుటకు వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ ఆర్.వీ.కర్ణన్ కు వినతి పత్రం ను అందసినట్లు టి.జె.ఎస్.కె.వి.కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు.ఇటీ కార్యక్రమంలో బస్తీ దావఖన కాంట్రాక్టు %ఒ% ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మంగళపాటీ సుమన్,కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య ,స్వప్న,శాంతమ్మ,పావని,హారిక,అనిత, అంబికా,మహేష్,భావిక,లావణ్య మరియు తదితరులు పాల్గొన్నారు...



# కాంగ్రెస్ నాయకుడు దయాకర్ వ్యాఖ్యలపై బీజేపీ నేత కర్రెడ్ల నరేందర్ రెడ్డి మండిపాటు

ప్రజాగొంతుక ప్రతినిది, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత కర్రెడ్ల నరేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.ఆయన మాట్లాడుతూ:-దయాకర్ గతంలో నోటి దూల వల్లే ఎమ్మెల్యే టికెట్ కోల్పోయారు.ఇప్పుడు మళ్లీ అదే తంటాలో పడకండి.మీ స్థాయి,మీ పార్టీ స్థాయి ఏంటో ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలి అని హెచ్చరించారు.మోదీపై దయాకర్ చేసిన విమర్శలను ఖండించిన నరేందర్ రెడ్డి,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని విమర్శించే స్థాయి మీది కాదు.ప్రపంచంలో భారత్ ఖ్యాతిని చాటి చెప్పిన ఘనత ఆయనదే.గాంధీల ఫ్యామిలీ చరిత్ర ఎలా ఉందో దేశ ప్రజలకు తెలిసిందే.దేశ చరిత్రను మార్చి తమకు అనుకూలంగా మార్చుకున్నవారు మీరు,అంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు.మీ పార్టీ భవిష్యత్తులో భూస్థాపితం కావడం ఖాయం.నోటిదూల ఉంటే ఇంట్లో పెట్టుకోండి.ప్రజల మధ్య మాట్లాడితే తగిన బుద్ధి చెబుతారు,అని హితవు పలికారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మహేష్, తిరుపతి,శ్రీనివాస్,గోపాల్ రెడ్డి,కృష్ణ తది



# భూభారతి చట్టంతో రైతులకు మేలు

గండీడ్ ఏప్రిల్ 19 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లాగండీడ్ మండలం వెన్నచెడ్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “భూ భారతి చట్టం”పై అవగాహన సదస్సు కార్యక్రమంలో మహబూబ్ నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి గారితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. మాట్లాడుతూ.. భూ సమస్యల సత్వర పరిష్కారానికి ‘భూ భారతి’ పరిష్కారం చూపుతుందని ,భూ భారతి చట్టం 100 ఏళ్ల వరకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా,వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు భూ భారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు.గతంలో బీఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ, గండీడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో నాగలక్ష్మి, ఎంపీడీవో దేవన్న, వెన్నచెడ్ మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, అనంత లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న,మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్శ్రీ సీతారామాలయం కళ్యాణ మండప నిర్మాణానికి దుబాయి వారధి సంఘం విరాళంరాయికల్ మండలంలోని రామాజీపెట్ గ్రామ శ్రీ సీతా రామాలయం లోని కళ్యాణ మండపం నిర్మాణానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అంత కలిసి రూ 45,500 రూపాయలని విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ కి వెళ్ళిన గ్రామానికి చెందిన యువకులు అంత కలిసి సంఘం గా ఏర్పడి గ్రామం లో పలు ఆద్యాత్మిక,సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు.దీనిలో భాగంగానే గ్రామంలోని శ్రీ సీతా రామాలయం కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు దాసమందం వెంకటేశ్వర్లు,వాసరీ రవి యాదవ్,బెజ్జంకి మోహన్,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ ఉప సర్పంచ్లు ఆర్మూరు నరేందర్,జకీలేటి హరీష్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు,వారధి సంఘం సభ్యులు కోల శ్రీనివాస్, పల్లికొండ గోపి,తొట్లే విష్ణు,అంబల్ల భూమరెడ్డి,న్యావ నంది రాజ్ కుమార్,రవి,గ్రామ నాయకులు అయిలేని భీమారెడ్డి,గుజ్జుల మోహన్ రెడ్డి,ఎనుగంటి పెద్ద లింబయ్య,దుగ్యాల రాంపతి రావు,ఎనుగంటి శంకర్,దొంగ గంగారెడ్డి,గుజ్జులా కిరణ్ రెడ్డి,ఇద్దం గంగారెడ్డి,దుబాయ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు



# సోనియా గాంధీ , రాహుల్ గాంధీలపై ఈ డి కేసులను వెంటనే ఎత్తివేయాలి - వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావు పేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 19 ఏప్రిల్ 2025.



నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ నేతలు సోనియా రాహుల్ గాంధీ పై ఈ డి తప్పుడు కేసు చేసిందని వెంటనే కేసులను ఎత్తివేయాలని,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చట్టాన్ని అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి రాజకీయ దృష్టి కోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు .తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టు బడులు పెడితే మనీ లాండరింగ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్లు ఆమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో కాంగ్రెస్ రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేక ఈ డి చార్జి షీట్ లో కాంగ్రెస్ అగ్ర నేతల సోనియా, రాహుల్ పేర్లను మోడీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని విమర్శించారు .నేషనల్ హెరాల్డ్ కేసుల్లో సోనియా రాహుల్ గాంధీ చార్జిషీట్ లో నమోదు చేయడాన్ని మొగిలి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.




# వరంగల్లో 27న,జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి,

నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు ఏప్రిల్ 19,భారత్ రాష్ట్ర సమితి రాజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినెటర్ ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం గడ్డపోతారం పిలిగిల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిన్నారం మండలం మరియు బొల్లారం మునిసిపాలిటీ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జండా ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెలా 27వ తేదీన వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని కార్యకర్తలు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో రోబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.నాయకులు కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతతో పని చేయాలని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని,కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.27వ తేదీన జరిగే బహిరంగ సభకు నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి,వెంకటేశం గౌడ్,సోమి రెడ్డి,తొంట అంజయ్య,పృథివి రాజ్, స్థానిక మాజీ సర్పంచ్ ప్రకాశం చారి,మణిక్ యాదవ్,తాజా మాజీ సర్పంచుల,మాజీ ఎంపీటీసీలు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):చౌటుప్పల్ మండలం,మల్కాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 758 లో పలు అభివృద్ధి పనులకు భూములు ఇచ్చిన 322 మంది రైతులుఇట్టి రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వని గత ప్రభుత్వం. గత కొన్ని సం.రాల నుండి పెండింగ్ లో వున్న రూ.2,73,63,451బకాయి నిధులను సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేపించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్ ,ఆద్వర్యంలో రాజగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఫ్లెక్సీ కి పాలభిషేకంచేసిన ,గ్రామశాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్, రామలింగేశ్వర స్వామి చైర్మన్ మల్కాజ్గిరి బాబు, రామస్వామి, లచ్చిరెడ్డి, అత్తాపురం భూపాల్ రెడ్డి, మహ్మద్ గౌస్ ఖాన్ మరియు తదితరులు పాల్గొన్నారు



# ఆడబిడ్డల పెళ్ళిలకు తులం బంగారం ఇవ్వాలి...



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట బి ఆర్ఎస్ పార్టి బహిరంగ సభ ను జయప్రదం చేయాలని గ్రామ గ్రామ నా పార్టి సమావేశాలు.బి ఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిఆదేశాల మేరకు నర్సంపేట రూరల్ మండలం లోని మాదన్న పెట,నాగుర్ల పల్లి గ్రామలలో సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో లిమండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే బహిరంగ సభకు అందరు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ కోరారు.అదేవిధముగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి ద్వార ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తాం అనీ చెప్పింది అనీ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు దాటుతున్న ఇప్పటి వరకు ఒక్కరికీ కూడా తులం బంగారం ఇవ్వలేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు,క్లస్టర్ ఇన్చార్జి లు మంచిక నర్సయ్య,మోటూరి రవి,తాల్లపెల్లి రాం ప్రసాద్,కడారి కుమారస్వామి,మాదన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు పెసరు సాంబరాజ్యం,కార్యదర్శి శనిగరపు జంపయ్య,మాజీ ఎంపిటిసి ఉడుగుల రాంబాబు,ఉద్యమకారులు తరిగొప్పుల మల్లేష్,ఉప సర్పంచ్ మారపాక నరసయ్య,మండల నాయకులు దేశిని ఆనంద్,దేసిని సుదర్శన్ సోషల్ మీడియా రాకేష్,నా గుర్లపల్లె గ్రామ పార్టి అధ్యక్షుడు సోమూర్తి రాజు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించి, పోడు భూములకు త్రీఫేస్ కరెంటు సౌకర్యాన్ని కల్పించాలని దుమ్ముగూడెం మండల సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య పత్తిపాక, జిన్నగట్ట గ్రామాలలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించి, గ్రామాలలోని పలు సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ గత పది వారాల నుండి పత్తిపాక, జిన్నగట్ట గ్రామాలలో ప్రజలు ఉపాధి పనులు చేస్తున్నప్పటికీ నేటి వరకు సంబంధిత బిల్లులు పడకపోవడంతో ఉపాధి హామీ పనులు చేసే కూలీలు తీవ్ర ఇబ్బందుల్ను పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు డబ్బులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా గంగవరం, జిన్నగట్ట, ప్రతిపాక పోడు భూములకు హక్కుపత్రాలు వచ్చిన ఆదివాసి రైతులందరికీ త్రీ ఫేస్ కరెంటు లైన్ మంజూరు చేయాలని, ఫారెస్ట్ పర్మిషన్ ఇచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని అధికారులను కోరారు. తులసమ్మ వాగు దగ్గర రెండు చెక్కుడాములు నిర్మించాలని, అంతర్గత రోడ్ల సౌకర్యాలు కల్పించాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ ప్రతి ఇంటికి పైపులైన్లు వేయాలని, అర్హులైన వారందరికీ వృద్ధాప్యయ పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం మండల కమిటీ సభ్యుడు సరియం ప్రసాద్, అపకా రంగయ్య, రామకృష్ణ, బాపనయ్య, అక్కమ్మ ,రాధ జయమ్మ ,మడకం గంగరాజు, జగిడి రాజబాబు, నారాయణ, రత్తమయ్య, శ్రీను నూప సన్యాసి, వెంకటేష్ వెంకటమ్మ , అపక లక్ష్మణ్, సోడి మురళి, ఉయక ధర్మయ్య ,సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 19:భూభారతి పోర్టల్ అమలులో భాగంగా శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో శివంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా గ్రంధాలయ చైర్మన్ సువాసిన రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే 7 కోట్ల హెచ్ఎండిఏ నిధులు వెనక్కి




షాద్ నగర్/ఏప్రిల్ 19/ప్రజా గొంతుకకొత్తూరు పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సాధారణ మరియు 2025%-%26 సంవత్సరానికి ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండిఏ నుండి మంజూరైన రూ.10 కోట్ల నిధుల్లో కేవలం రూ.3 కోట్ల పనులనే పూర్తి చేసి, మిగతా రూ.7 కోట్ల పనులు ప్రారంభించకపోవడం వల్ల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని పేర్కొన్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తీవ్రంగా స్పందించారు.వెనక్కి వెళ్లిన నిధులు తిరిగి రావాలి:వెంటనే చర్యలు తీసుకుని రూ.7 కోట్ల నిధులను తిరిగి తెచ్చి, మొదట అనుకున్న అభివృద్ధి పనులకే వినియోగించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ఈ విధమైన అలసత్వం మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.త్రాగునీటి విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలి:రాబోయే వేసవి నెలల్లో మున్సిపాలిటీలో త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందుగానే ప్రణాళికలు వేసి, ప్రజలకు నీటి సరఫరా నిరవధికంగా కొనసాగించాలని సూచించారు.కౌన్సిలర్ల ప్రోటోకాల్ సమస్యపై ఆగ్రహంప్రతి వార్డులో జరుగుతున్న పనులపై సంబంధిత కౌన్సిలర్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కౌన్సిలర్ తన వార్డులో అభివృద్ధికి బాధ్యత తీసుకుని పని చేసే విధంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ బాల్ రాజు, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాధవి గోపాల్ గౌడ్, చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీను, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, హెమావతి, జయమ్మ, మాదారం నర్సింహులు గౌడ్, ప్రసన్న యాదయ్య, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న ఫైనాన్స్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుజలగలా పీడిస్తున్న ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలి.పెద మహిళలకు ఉచితంగా రుణాలు అందించాలి.బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్ని వర్తింపజేయాలి గ్రామ సమైక్యల ద్వారా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించాలి...విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ నాయకులు డిమాండ్ సామాన్య ప్రజలను మైక్రో ఫైనాన్స్ సంస్థ లు నడ్డి విరుస్తున్నయనీ ఆటువంటి ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలని .. ఆ సంస్థల వల్ల అనేకమంది పేద మహిళలు అభాసపాలై ఆత్మహత్యలే శరణ్యంగా చనిపోవడం జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ కె వి పి ఎస్ సి మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు మండల కేంద్రమైన బోనకల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల పుట్టకొచ్చాయని వెంటనే వాటిపై కొరడా రులోపించి ప్రభుత్వం సుమోటోగా తీసుకొని ఆ సంస్థలను మూసివేయాలనివారు తెలిపారు అట్టి సంస్థ లను మూసి వేసే బాధ్యత అధికారులకు అప్పజెప్పాలని వారు తెలిపారు పల్లెలలో పెన్ను భూతముల పట్టిపీడిస్తున్న ఈ మైక్రోఫైనన్స్ సంస్థలు వైపు అమాయకులు ప్రజలు వెళ్లకుండా డ్వాక్రా గ్రామ సమైక్యల ద్వారా పల్లెల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళలను చైతన్య పరచాలని వారు డిమాండ్ చేశారు అనేకమంది దళిత బిడ్డలు, నిరుపేద కుటుంబాలు రోడ్డున పడి ఏమి చేయలేని దిక్కుతోచని స్థితిలో అభాగ్యులవుతున్నారని దీన్ని వెంటనే ప్రభుత్వం స్పందించి అట్టి కుటుంబాలు ఆదుకోవాలి అన్నారు అంతే కాకుండా పేద మహిళలకు ఉచిత రుణాలు అందించాలని డ్వాక్రా గ్రూపుల ద్వారా అనేకమైన రుణాలు పూర్తిస్థాయిలో వడ్డీ లేకుండా నేరుగా బ్యాంకులు ద్వారా మంజూరు చేయాలన్నారు అదేవిధంగా ఎటువంటి బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రుణాలు మంజూరు చేసి తద్వారా పేద కుటుంబాల అభ్యున్నతికి పాటుపడాలని వారు కోరారు ఆర్థికంగా వెనకబడినటువంటి పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశం లో కెవిపిఎస్ నాయకులు నోముల పుల్లయ్య, ఏసుపోగు బాబు మంద సత్యానంద బంక శీను తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడి ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) 19 ఏప్రిల్ 2025.నర్సంపేట నియోజకవర్గం, దుగ్గొండి మండలం, ముద్దునూరు గ్రామంలో, రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ముద్దునూరు గ్రామానికి చెందిన చింత సురేష్-ఇంద్ర గారి ఇంటిలో ఏర్పాటు చేసిన భోజనానికి హాజరైన గౌరవ ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి గారు,ఎంపీ పోరిక బలరాం నాయక్ గారు జిల్లా కలెక్టర్ గారు మార్కెట్ కమిటీ చైర్మన్ గారు,ఆర్ డిఓ గారు అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం... తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు సూచించారు.రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని,ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం పట్టణంలో, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర భద్రాచలం పట్టణం పాత మార్కెట్ మహాత్మ గాంధీ కూడలి నుండి అంబేద్కర్ కూడలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వరకు పదయత్ర చేయడం జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు తెలంగాణ రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ భద్రాచల నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రమోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం వీరయ్య మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని.ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు.టీపీసీసీ సెక్రటరీ ప్రమోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.



## మధిర లో జరుగుతున్న
## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఈనెల 21న మధిరలో నిర్వహించే మెగా జాబ్ మేళాను ప్రారంభించనున్న ఉప మల్లు ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.5000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా జరగనున్న మెగా జాబ్ మేళ మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ... మధిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారథ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరవుతారు. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించి నిరుద్యోగులతో ఇంట్రాక్షన్ అవుతారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి సుమారు 80 కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. ఆయా కంపెనీలు ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు.. కావున నియోజకవర్గ నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహంగీర్ కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్ రామారావు మైలవరపు చక్రి మొదలగు వారు పాల్గొన్నారు

## విజయవంతంగా ముగిసిన
## సర్వోదయ సంకల్ప శిబిరం

స్తంభంపల్లిలో శ్రమదానంతో సందేశం ఇచ్చిన ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల, ఏప్రిల్ 19(ప్రజా గొంతుక) %-% జగిత్యాల జిల్లా వెల్కటూర్ గ్రామంలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో రెండు రోజుల సర్వోదయ సంకల్ప శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ శిబిరంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.శిబిరం రెండవ రోజు జగిత్యాల ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ప్రభుత్వ విప్) ముఖ్య అతిథిగా పాల్గొని, శిబిరంలో క్రియాశీలంగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి స్తంభంపల్లి గ్రామంలో శ్రమదానం చేశారు. గ్రామ పరిశుభ్రత, అభివృద్ధి పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ స్వయంగా ముమ్మరంగా పనిచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లి, నేరుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజంలో మార్పు తీసుకురాగలదు," అని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి ఇదే మార్గమని సూచించారు.రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ, "ఈ శిబిరం మంచి స్పందనను పొందింది. శ్రమదానం ద్వారా ప్రజాప్రతినిధులు నైతిక బాధ్యతను పెంచుకునే అవకాశంగా ఇది నిలిచింది," అని తెలిపారు.ఈ శిబిరం జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక మైలురాయిగా నిలిచిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి
# 'భూభారతి'

మహమ్మదాబాద్ ఏప్రిల్ 19 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంతెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం,భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సు ఈరోజు మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్ పల్లవి ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో మహబూబ్నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి గారితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి పరిష్కారం చూపుతుందని భూభారతి చట్టం 100 ఏళ్ల వరకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి భూభారతి చట్టం అమలు చేశారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి ఫోల్డర్ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో. మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ రాములు, పిఎసిఎస్ చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రాంగ్య నాయక్. మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, గిరిధర్ రెడ్డి, ఎమ్మార్వో తిరుపతయ్య, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## "రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే పార్టీలకు బుద్ధిచెప్పాలి"




శంషాబాద్, ఏప్రిల్ 19 (ప్రజా గొంతుక) ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం భాగంగా శంషాబాద్ మండలం కవ్వగూడ మరియు నర్కూడ గ్రామాల్లో భారీ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, కోఆర్డినేటర్ ఇంచార్జ్ వినోద్ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కవ్వగూడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి, నర్కూడ వరకు పాదయాత్ర జరిపారు. రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి జానకిరామ్,మాజీ జడ్పీటీసీ నీరటి తన్వి రాజు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, ఎంపీటీసీలు, సర్పంచులు, మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళా కాంగ్రెస్, అనుబంధ సంఘాల నేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, సీనియర్ నాయకులు విశేషంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కి తార్పాలిన్స్ గౌనె సంచులు ఇప్పించండి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు తాము పండించినటువంటి ధన్యమును వర్షం వచ్చినపుడు తడవకుండా ఉండడానికి తార్పాలిన్స్ అవసరం ఉన్నందున వెంటనే (1000) తార్పాలిన్స్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ కు ఇప్పించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడగలరని అసిస్టెంట్ కలెక్టర్ జి వీరారెడ్డిని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు కోరడమైనది.అలాగే గోనె సంచులు కొరత లేకుండా అందచేయాలనీ కోరడం జరిగింది తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలనీ అసిస్టెంట్ కలెక్టర్ జి విరారెడ్డి ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యవైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి డైరెక్టర్ ఎండి గౌస్ ఖాన్పబ్బు శ్రీకాంత్ గౌడ్కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్. మొగుదాల రమేష్ గౌడ్ కాసార్ల శ్రీనివాస్ రెడ్డి మొగుదాల వెంకటేష్ పాల్గొన్నారు

# హలో ఉద్యమకారుడా
# చలో సికింద్రాబాద్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సోమవారం రోజు జరుగు తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశం సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో ఈనెల 21న ప్లీనరీ సమావేశం నిర్వహించబడును. తెలంగాణ ఉద్యమకారులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు అభిమానులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఈ నెల 21న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించు ప్లీనరీ సమావేశమునకు అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో చేర్చిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు ఇచ్చిన పళ్ళు హామీలను జూన్ రెండో తేదీలోగా అమలు చేయాలని ఉద్దేశంతో ఈ ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ ప్లీనరీ సమావేశం కు 33 జిల్లాలలో ఉద్యమకారులు కళాకారులు పాల్గొని విజయవంతం చేసి తెలంగాణ ఉద్యమకారులు కళాకారులు ఫోరం ఐక్యతను చాటాలని వారు కోరారు.

## బిఆర్ఎస్ సైనికుల్లారా
## వరంగల్ సభకు భారీగా తరలి రండి



ప్రజాగొంతుక న్యూస్ ఏప్రిల్ 20, జవహర్ నగర్.బిఆర్ఎస్ పార్టీ అధినేత కె.సి.ఆర్ గారి పిలుపుమేరకు చలో వరంగల్ బహిరంగ సభ మేడ్చల్ నియోజక వర్గం స్థాయి సన్నాక సమావేశానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మాజీ మంత్రి చామకూరా మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య,12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ హాజరుయారు. స్థానిక శాసనసభ్యుడు మాజీ మంత్రి చామకురా మల్ల రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన బి.ఆర్.ఎస్ అధినేత కే.సి.ఆర్ పిలుపుమేరకు చలో వరంగల్ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వరంగల్ సభను విజయవంతం చేయాలని వారు దిశా నిర్దేశం చేశారు. అనంతరం చలో వరంగల్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోవహార్ నగర్ బి.అర్.ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ లలిత యాదవ్, సంగీత రాజశేఖర్, జిట్టా శ్రీవాణి, ఉద్యమకారులు సుధాకర్ చారీ, రెడ్డి శెట్టి మహేష్, బండకింద ప్రసాద్, శోభ రెడ్డి, బండి నవీన్ గౌడ్, సాదిక్, ముకేరా సతీష్,12వ డివిజన్ అధ్యక్షుడు దున్నపోతుల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు విజయ, లక్ష్మీ యాదవ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ బాబు, డివిజన్ ప్రజలు పాల్గొనడం జరిగింది.




# ఘనంగా జరిగిన
# రన్ ఫర్ జీసస్ ర్యాలీ.

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ చేశారు. ఏసుప్రభు మరణమును పునరుద్దానమును గూర్చి భక్తి గీతాలు ఆలపిస్తూ, బైబిల్లో బోధించిన ఏసుప్రభు మాటలు ప్రకటిస్తూ, కొత్తూరు నుండి కొండపల్లి ప్రధాన రహదారి గుండా పాస్టర్లు,భక్తులు, కవాతు చేశారు. ప్రముఖ పాస్టర్లు బోధిస్తూ ఏసుప్రభు సర్వమానవాళిని పాపము నుండి రక్షించుట కొరకు, మానవాళికి నిత్య జీవము పరలోకములో ఇచ్చుట కొరకు ఏసుప్రభు ఈ భూమి మీదకి వచ్చాడని, ప్రేమను బోధించాడని, శాంతి, సహనం, ఐక్యతను, బోధించాడని, అలాగే దేవుడు సిలువ మరణం పొంది, మూడో రోజున మరణాన్ని జయించి సజీవుడుగా తిరిగి లేచాడని, ఆయన త్వరగా పరలోకము నుండి రాబోవుచున్న దేవుడని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ బీవీ రత్నం, పాస్టర్ ప్రసంగి, పాస్టర్ జాన్, పాస్టర్ జానేష్, పాస్టర్ సుందర్ పాల్, పాస్టర్ యాకోబు, పాస్టర్ ఏలియా, తదితర పాస్టర్లు, బిలీవర్స్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ పై ఆకస్మిక తనిఖీలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల పై శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వైద్యులు లేకుండానే కొన్ని ఆసుపత్రులు నడుస్తున్నట్లు సమాచారం అందడంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. తనిఖీల సమయంలో ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వివరాలు, నామినేటెడ్ వైద్యుల ప్రాప్యత, అందిస్తున్న వైద్య సేవల సమయాలు, వారి వాలిడిటీ సర్టిఫికెట్లు తదితర అంశాలను పరిశీలించారు. కొన్ని హాస్పిటల్స్ లో నియమ నిబంధనలు పాటించకపోవడం గుర్తించి సంబంధితులకు తగు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. ఈ తనిఖీలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం, ఎన్‌హెచ్ఎం పీఓ డాక్టర్ అనిత, ఏవో డాక్టర్ శ్రీశైలం, డిప్యూటీ డెమో మనోహర రాణి, ఎస్ ఓ వీరయ్య, సీసీ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో నిరుద్యోగ యువతీ యువకులకు సదవకాశం







ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గం బోనకల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగం మేళా గురించి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక ప్రణాళిక మరియు ఇంధన శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులు భట్టి విక్రమార్క మల్లు గారు మధిర నియోజకవర్గం లో ఉన్నటువంటి నిరుద్యోగుల కోసం వారి భవిష్యత్తు బాగుండాలని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు తీసుకురావాలని సదుద్దేశంతో ఈ నెల 21వ తేదీన మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్స్ నందు మెగా ఉద్యోగ మేల 80 సంస్థలు 5000 ఉద్యోగాలు కల్పించాలని ప్రజా పాలన ప్రభుత్వం నిర్వహించే ఈ ఉద్యోగమేళాలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులు ప్రభుత్వం నిర్వహించే ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ బాబు మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, బోనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మతోట జనప్రియ కుమార్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పర్సగాని వేణు, మధిర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, ఎర్రుపాలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నంద్రు బాబురావు, జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ భూక్య భద్రం నాయక్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కూరపాటి ప్రవీణ్ కుమార్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో నిరుద్యోగ యువతీ యువకులకు సదవకాశం




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో 21/04/2025 తేదీన మన మధిరలో నిర్వహిస్తున్న మెగా ఉద్యోగ మేళాలో 80o పైగా కంపెనీలలో 5000 ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న జాబ్ మేళాలో గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దీనిలో భాగంగా వంగవీడు గ్రామంలో పోస్టర్ ను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి మాజీ ఎంపీటీసీ జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి గుడిద వేంకటేశ్వర్లు పలగాని మురళి నాగిరెడ్డి గుడిద కిషోర్ బాణావత్ గోపి పలగాని హనుమంతరావు మొదలైన వారు పాల్గొన్నారు.

# నేటినుండి విద్యార్థులకు సెలవులు

శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ పెద్ద గోల్కొండ 20 ఏప్రిల్25 నుండి 11 జూన్ 25 వరకు వేసవి సెలవులు తిరిగి 12 జూన్ 25 రోజున పాఠశాలలు ప్రారంభమవుతాయి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ......విద్యా సంవత్సరం ముగిసి వేసవి సెలవులకు చేరుకుంటున్న తరుణంలో, మీ అందరికీ చాలా సంతోషకరమైన మరియు ఉత్తేజకరమైన వేసవి సెలవులు కావాలని కోరుకుంటున్నాము! విశ్రాంతి తీసుకోవడానికి, రీఛార్జ్ చేసుకోవడానికి మరియు మీ ప్రియమైనవారితో నాణ్యమైన సమయాన్ని ఆస్వాదించడానికి ఈ సమయాన్ని కేటాయించండి. కొత్త అభిరుచులను అన్వేషించడానికి, సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొనడానికి మరియు జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను ఏర్పరచుకోవడానికి మేము మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాము. ఈ విరామ సమయంలో సురక్షితంగా ఉండటానికి మరియు బాధ్యతాయుతమైన ఎంపికలు చేసుకోవడానికి గుర్తుంచుకోండి. మీ ఆసక్తులను సిద్ధం కావడానికి ఈ సమయాన్ని ఉపయోగించుకోవాలని మేము మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాము. పాఠశాల సంవత్సరం అంతటా వారి కృషి మరియు అంకితభావానికి మా విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలియజేయాలనుకుంటున్నాము. విద్యార్థుల కోసం, మీ మనస్సులను నిమగ్నం చేయడానికి మేము కొన్ని ఐచ్ఛిక సెలవు హోంవర్క్‌లను కూడా సిద్ధం చేసాము. నేర్చుకోవడం కొనసాగించడానికి మరియు మీ అభిరుచులను అన్వేషించడానికి ఇది ఒక గొప్ప అవకాశం. రేపటి నుండి విద్యార్థులకు వేసవి సెలవులు ప్రారంభమవుతాయి.20-04-2025 నుండి 11-06-2025పాఠశాల 12-06-2025న తిరిగి ప్రారంభమవుతుంది. అద్భుతమైన మరియు సురక్షితమైన వేసవి సెలవులను గడపండి. శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్, పెద్ద గోల్కొండ

## హాలియా మున్సిపాలిటీలో అమృత్ 2.0 పై సమీక్షా సమావేశం



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా:ఏప్రిల్:19నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకానికి సంబంధించిన సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి , మిర్యాలగూడ ఉప కలెక్టర్ అమిత్ , మున్సిపల్ కమిషనర్ ఎం రామదుర్గా రెడ్డి , పబ్లిక్ హెల్త్ శాఖ నుండి ఎస్ ఈ . శ్రీ కె. వెంకటేశ్వర్లు, ఈ ఈ . జి. సత్యనారాయణ , డివై ఈ ఈ. బి. మనోహరా, ఏ ఈ . సురేష్, మరియు అమృత్ పనుల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొత్తం రూ.15.20 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించబడింది. ఇందులో భాగంగా హాలియా మున్సిపాలిటీలో నాలుగు కొత్త నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టనున్నారు. వీటి సామర్థ్యం వరుసగా 500 కే ఎల్, 200కే ఎల్, 900కే ఎల్, 300 కే ఎల్ గలవిగా ఉంటుంది. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ సామర్థ్యం 1.24 మిలియన్ లీటర్లుగా ఉండగా, ఈ కొత్త ట్యాంకుల ద్వారా అదనంగా 1.70 మిలియన్ లీటర్లు కలుపుకొని, మొత్తం సామర్థ్యం 2.94 మిలియన్ లీటర్లకు పెరగనుంది.అలాగే, ఇప్పటివరకు నీటి సరఫరా లేని ప్రాంతాల్లో నీటి పైప్‌లైన్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 14.64 కిలోమీటర్ల పైప్‌లైన్ నెట్‌వర్క్ నిర్మించనున్నారు, ఇందులో 9.02 కిలోమీటర్లు ప్రధాన పైప్‌లైన్ మరియు 5.62 కిలోమీటర్లు పంపిణీ నెట్‌వర్క్‌గా ఉంటాయి. ఈ పనుల ద్వారా మొత్తం 935 ఇంటికీ కొత్త నీటి కనెక్షన్లు లభించనున్నాయి.ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం హాలియా మున్సిపాలిటీలో భవిష్యత్తులో నీటి కొరత లేకుండా నీటి సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,తెలిపారు.ఇంకా, కాంట్రాక్టర్లు మరియు సంబంధిత అధికారులు ఈ పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## కొండగట్టు లో మూతపడ్డ మరుగుదొడ్ల పునరుద్ధరణ కోసం

# ఏ ఈ శ్రీకాంత్ రావు కు వినతి పత్రం

### -జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా కమిటీ సభ్యులు




జగిత్యాల: ప్రసిద్ధ హనుమాన్ ఆలయం కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద భక్తులు ఎదుర్కొంటున్న మరుగుదొడ్ల సమస్యపై జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ఈ.ఓ శ్రీకాంత రావు కి శనివారం వినతి పత్రం అందజేశారు.15 సంవత్సరాల క్రితం దేవాలయ ప్రాంగణంలో నిర్మించబడిన సులభ్ కాంప్లెక్స్ మరుగుదొడ్లు నిర్వహణ లేక మూతపడ్డాయి. దీనివల్ల రోజూ వేలాది భక్తులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. భక్తుల ఫిర్యాదులపై స్పందించిన శ్రీనివాస్, ఏ ఈ ఆలయ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ రావు కు వినతి పత్రం ఇచ్చారు.వినతి పత్రంలో మూడు ముఖ్య డిమాండ్లు: 1:మూతపడ్డ మరుగుదొడ్లను వెంటనే మరమ్మతు చేసి తిరిగి ప్రారంభించాలి. 2:పరిశుభ్రత కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలి లేదా బాధ్యత వహించే ఏజెన్సీని నియమించాలి. 3:భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మరిన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచాలి.భక్తుల ఆరోగ్యం, భద్రత, గౌరవం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలి అంటూ ఆలయ అధికారులను కోరిన జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ ,ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు గుగ్గిళ్ల సత్యనారాయణ, మల్యాల మండల అధ్యక్షులు సామల లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడెపు భరత్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వార్డెన్ రేగొండ నరేందర్

## పదవి విరమణ కార్యక్రమం...

### జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ విక్రమ్ కుమార్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, ఉద్యోగం చేసే సమయంలో సేవా మంచితనం ను ఎల్లప్పుడు గుర్తిస్తారని జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ విక్రమ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో బచ్చన్నపేట ఎస్సీ హాస్టల్ వసతిగృహం వార్డెన్ రేగొండ నరేందర్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు, హాజరై వార్డెన్ రేగొండ అనిత నరేందర్ దంపతులను సన్మానించారు. వార్డెన్ గా చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన అభివృద్ధి అధికారి రవీందర్, (డిఎస్ పీ) టి. నారాయణ, వార్డెన్ నరేందర్ కుమారుడు అజయ్ కుమార్- అనూష , కూతురు అనూష - సాయి ప్రణీత్ కుమార్, ఉపాధ్యాయులు, మీడియా మిత్రులు, కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు, పలువురు పాల్గొన్నారు...

# రైతులు ఆ ధైర్యపడవద్దు......

### రైతులను పరామర్శించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంపిడుగుపాటుకు గురైన బాధిత రైతులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. బచ్చన్నపేట మండలం, అలింపూర్ గ్రామంలో పిడుగుపాటుకు గురై జనగామ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా వారికి బ్రెడ్లు, పండ్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షానికి పిడుగుపాటు కు గురైన రైతులను పరామర్శించడం జరిగిందని, వారిని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని తెలియజేశారు. రైతులు ఈ సమయంలో జాగ్రత్తగా ఉండాలని, వర్షం వచ్చే సమయంలో చెట్ల కింద నిలపడకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు.మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్, పెద్ద పార్టీ కర్ణాకర్ ,తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డ్ ను సందర్శించిన మార్కెట్ చైర్మన్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాత్రి కురిసిన ఆకాల వర్షానికి తడిసిన ధాన్యాని పరిశీలించి రైతులతో మాట్లాడిన మార్కెట్ చైర్మన్ శ్వేత వెంకన్న ,డైరెక్టర్లు. రైతులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయానికి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భాను గౌడ్ ,లింగమూర్తి, కృష్ణ రెడ్డి, రాంరెడ్డి, కనకయ్య, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.